అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కడప : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పారదర్శకంగా, అవినీతి రహితంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి పేదవాడికీ గడప ముంగిటకే సంక్షేమ పథకాల వెల్లువగా అందించడం జరుగుతోందని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు .ఆదివారం నగరంలోని 42/4 వ డివిజన్ రవీంద్ర నగర్ సచివాలయం-4 పరిధిలో కార్పొరేటర్ చల్లా స్వప్న, ఇన్‌ఛార్జి చల్లా రాజశేఖర్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. రవీంద్ర నగర్‌లోని లైఫ్ ఫార్మసీ మెడికల్ స్టోర్ వీధి నుంచి ఉపముఖ్యమంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా, డైరెక్టర్ బంగారు నాగయ్య యాదవ్, కార్పొరేటర్లు నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చర్చించేనా!

వరదల్లో కొట్టుకుపోయిన అన్నమయ్య కట్ట (ఫైల్‌ఫొటో)

- సా..గుతున్న ఉక్కు పరిశ్రమ ఏర్పాటు
- అన్నమయ్య నిర్వాసితుల స్వాంతనేదీ
- 'కొప్పర్తి' పైప్‌లైన్ ఏర్పాటు ఎప్పుడో?!
- నేడు జడ్‌పి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - కడపప్రతినిధి

జిల్లా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో చర్చించడంపై ప్రజానీకం దృష్టి నిలిపింది. ప్రతి పక్ష టిడిపి నుంచి పాలకపక్షం తప్పిదాలను నిలదీసే అవకాశాలు తగ్గిన నేపథ్యంలో సమగ్ర చర్చ దేవతా వస్త్రంలా మారిన సంగతి తెలిసిందే. జిల్లా ప్రధానంగా వ్యవసాయాధికారి ప్రాంతం. ఇటువంటి జిల్లాలో రబీలో సాగు నత్తనడకన సాగుతుండడం, ఎరువులు కొరత ఏర్పడినట్లు రాష్ట్ర సమీక్షా సమావేశంలో వెల్లడి కావడం ఆందోళన కలిగిస్తోంది. దీంతోపాటు ఉమ్మడి జిల్లాలోని అన్నమయ్య, గండికోట నిర్వాసితుల మొర, పింఛా, ఎల్ఎస్‌పి గేట్ల మరమ్మతులు, సర్వరాయ సాగర్, బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ల లీకేజీ, యురేనియం పైప్‌లైన్ పనుల పురోగతిపై ప్రధానంగా చర్చించాల్సి ఉంది. 2021 నవంబర్ వరదల్లో అన్నమయ్య రిజర్వాయర్ మట్టి కట్ట తెగిన సందర్భంగా సుమారు ఆరు గ్రామాల ప్రజానీకం నిర్వాసితులుగా మారిన సంగతి తెలిసిందే. అప్పట్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిర్వాసితులను ఆదు కుంటామని హామీనిచ్చారు. ఇప్పటికీ హామీలో ఆశించిన పురోగతి కనిపించ లేదు. ఇదిలాఉండగా పింఛా, ఎల్ఎస్‌పి గేట్లకు మరమ్మతులు, సర్వరాయసాగర్, బ్రహ్మంసాగర్ లీకేజీల పరిష్కారం, యర్ర బల్లి - పార్నపల్లి పైప్ లైన్ పనుల్లో ఆలస్యం కారణంగా యురే నియం నిర్వాసిత గ్రామాలకు తాగునీటి సమస్య ఎప్పటికి పరిష్కారమవుతుందో సమాధానం రాబట్టాల్సి ఉంది. ప్రతియేటా వర్షాకాలంలో వచ్చే వరదల నుంచి బుగ్గవంక పరీవాహక ప్రాంతాల పరిరక్షణపై దృష్టి సారించాల్సి ఉంది. గండికోట నిర్వాసితులకు రూ.ఏడు లక్షల పరిహారానికి అదనంగా మరో రూ.మూడు లక్షలను అందిస్తామని ఇచ్చిన హామీని నిలుపుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తు ఒడడం ఆం దోళన కలిగిస్తోంది. ఉమ్మడి కడప జిల్లాకు జీవనాడిగా పేర్కొంటున్న ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పనుల ప్రారంభం ఊరిస్తూనే ఉంది. 2019 సార్వత్రిక ఎన్నికల ముంగిట వైసిపి అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ అమలుకు నోచుకో లే దు. జనవరి చివరి వారంలో జెఎస్‌డబ్ల్యు సంస్థ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పనులను ప్రారంభిస్తామని ప్రకటించిన హామీ వాయిదాల మీద వాయిదాలు పడుతూనే ఉంది. దీనికితోడు కొప్పర్తి పారిశ్రామికవాడలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన నీటి సర ఫరా పైప్‌లైన్ ఏర్పాటుకు ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఫలితంగా జిల్లాలోని డివైఎఫ్‌ఐ వంటి యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక హోదా సాధన సమితి సమరయాత్ర 2. 0 ప్రారం భమైంది. దీనికి తోడు 15 ఫైనాన్స్ నిధుల్లో 60 శాతం కరెంటు ఛార్జీలను మళ్లించ డంపై సర్పం చుల్లో ఆగ్రహం వ్యక్తమవు తోంది. దీంతోపాటు జిల్లాలోని 24 సిపిడబ్ల్యు స్కీములకు సుమారు ఆర్నెళ్ల కిందట నిర్వహించిన టెండర్లలో సుమారు ఆరు నుంచి ఎని మిది స్కీములకు లెస్‌తో దక్కిం చుకున్న కాంట్రాక్టులను టెండర్‌దా రులకు కట్టబె ట్టకుండా కె2 పేరుతో తమ అస్మదీయులకు కట్ట బెట్టడం, బిల్లుల చెల్లింపులు చేయడంలో రాజకీ యం చేయడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగిస్తోంది.

ప్రజల ఆస్తులు 'కార్పొరేట్' స్వాహా

ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె . ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

దేశ ప్రజల ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టే విధంగా మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన 'చలో ఢిల్లీ సన్నాహక' సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆదానీ సామ్రాజ్యం కుప్పకూలిపోతుందని, రూ.10 లక్షల కోట్లు ఆవిరి అయిపోయిందని, 18 వేల కోట్ల ఎల్ఐసి దివాలా తీయించారని, ప్రజల సొమ్మును ఆదానికి దోచి పెట్టారని విమర్శించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. అవుట్ సోర్స్, కాంట్రాక్టు ఉద్యోగులకు, స్కీం వర్కర్లకు వేతనాల పెంచలేదన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పోరాటం ద్వారా వచ్చిన 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లు మార్చి పెట్టుబడి దారులకు అనుకూలంగా చేశారని విమర్శించారు. ఎనిమిది గంటల పనిని 12 గంటలకు చేశారని, సమ్మె చేసే హక్కును, సంఘం పెట్టుకునే హక్కును లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర లేకుండా, పనిముట్లు ఎరువులు ధరలు పెంచారన్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశాన్ని కేంద్రంలో మతోన్మాద బిజెపి పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ లాంటి మత రాజ్యాలుగా మార్చాలని ప్రయత్ని స్తున్నారని తెలిపారు. ఏ మతం జోక్యం లేకుండా లౌకిక దేశంగా ఉండాలని కోరారు. వామ పక్షాలు తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్లో నిధులు కోత విధిస్తున్నారని, ఉపాధి కూలి రూ.600 పెంచాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని, పట్టణాలకు విస్తరించాలని, కోరారు. విద్యుత్ సంస్థల ప్రయివేట్ పరం చేయటం, రాష్ట్రంలో విద్యుత్తు ఛార్జీలు పెంచి స్మార్ట్ మీటర్లు పెట్టడం, రైతులు, ప్రజల పైన భారాలు మోపడం కోసమని హెచ్చరిం చారు. కార్మిక, రైతు కూలీ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న నిర్వహించబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్, జిల్లా ఉపాధ్యక్షులు జి. చంద్రశేఖర్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోపాలకృష్ణయ్య, దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, ఉపాధ్యక్షులు సురేష్, సిఐటియు జిల్లా నాయకులు పాపిరెడ్డి, సత్య నారాయణచారి, లక్ష్మీదేవి, భైరవ ప్రసాద్, వెంకట సుబ్బయ్య, చంద్రారెడ్డి, గోపి,వెంకటపతి, సాల్మన్, విజయకుమార్, చంటి, కేశవ, మహబూబ్ తార, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సునీల్ కుమార్, ఎం. ఆర్ .నాయక్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని, శివకుమార్ పాల్గొన్నారు.

ప్రజా సంఘాల సదస్సులో మాట్లాడుతున్న ప్రభాకర్ రెడ్డి

'ప్రచారాలు మానుకోవాలి'

ప్రజాశక్తి - కడప అర్బన్

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపునకు ఆర్‌జెడి, డిఇఒ ప్రచారం చేయడం మానుకోవాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎమ్మార్ నాయక్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం.చిన్ని, కార్యదర్శి వీరనాల శివకుమార్ మాట్లాడుతూ మార్చిలో జరగబోయే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎన్నికల నేపథ్యంలో కడప జిల్లా ఆర్జెడి, డీఈవోలు వైసిపి అభ్యర్థుల గెలుపు కోసం తెర వెనుక కృషి చేయడం దారుణమన్నారు. ఒకవైపు ఇదే అధికారులు నిబంధనలకు అతిక్రమించి పనిచేస్తే చర్యలు తీసుకుంటామని చెబుతూనే వారే నిబంధనలను అతిక్రమించడం ఏమిటని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలలో ప్రయివేట్ విద్యాసంస్థలలో ఉపాధ్యాయ ఓటర్లు దొంగ ఓట్లు విచ్చలవిడిగా నమోదు అయ్యా యని ఫిర్యాదులు చేసినా ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ ఉపాధ్యాయులను సైతం ప్రలోభాలకు గురి చేసే విధంగా అభ్యర్థులు ప్రచారాలు నిర్వహిస్తున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఒకవైపు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి విచ్చలవిడిగా ప్రలోభాల గురి చేసే విధంగా వ్యవహార శైలి ఉందని తెలిపారు. నిబంధన అతిక్రమించి వ్యవహరిస్తున్న ఆర్‌జెడి, డిఇఒలపై పైన ఎన్నికల అధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ పాల్గొన్నారు.

నేడు జాతీయ జెండా ఆవిష్కరణ

కడప : రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా జనవరి 30న మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా, కడప జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో, అన్ని మండల కేంద్రాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు తెలిపారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ హాజరవుతున్నట్లు తెలిపారు.

అసైన్‌మెంట్‌లో పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలి

కాశినాయన : త్వరలో నిర్వహించబోయే అసైన్‌మెంట్ కమిటీలో పేదలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం మండల కన్వీనర్ పోలయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామాల్లో పేదలు చాలామంది భూమి సాగు చేసుకుంటున్నారని, వారిని గుర్తించి అసైన్‌మెంట్ కమిటీలో పేర్లు నమోదు చేసి పట్టాలు ఇప్పించాలని కోరారు. భూకబ్జాదారులు పెట్టబోయే బినామీ పేర్లను ఎక్కడా చేర్చవద్దని చెప్పారు. ఇతర రాష్ట్రాల వారికి ఎక్కడా చోటు కల్పించరాదని తెలిపారు. భూమి లేని పేదలకు మాత్రమే భూ పంపిణీ చేయాలని పేర్కొన్నారు. మండలంలోని అక్కేమ్‌గుండ్లు, సావిశెట్టిపల్లె రెవెన్యూ పొలాల్లో ఇతర జిల్లాలు, రాష్ట్రాల్లో ఉన్న వారి పేర్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసైన్మెంట్ కమిటీలో ఏ పొరపాటు చేసినా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

కుష్టు నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి-అట్లూరు

మాట్లాడుతున్న వైద్యాధికారులు

జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం ఉంటుందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె. అమీజా బేగం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మురళీ తెలిపారు. ఆదివారం వారు విలేకర్లతో మాట్లా డుతూ సోమవారం నుంచి ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతుందని కుష్టు వ్యాధి లెప్రే అనే బ్యాక్టీరి యా వస్తుందని చెప్పారు. ఈ క్రిములు దగ్గడం, తుమ్మడ్డం వల్ల వ్యాప్తి చెందుతుందని పేర్కొన్నారు. మూడు నుంచి ఐదేళ్ల వరకు లక్షనాలు కన్పించదని చెప్పారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు చర్మంపై రాగిరంగు మచ్చలు ఏర్పడుతాయని తెలిపారు. నరాలు తిమ్మిరిగా అనిపించడం వంటి లక్షణాలుంటాయన్నారు. ఈ లక్షణాలు ఉంటే దగ్గరలో ఉన్నపిహెచ్‌సిలో వైద్య పరీక్షలు వెంటనే నిర్వహించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు

ఉమ్రా యాత్రకు పయనం

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని ట్రంక్ రోడ్డులో ఉన్న అక్బర్ హజ్ ఉమ్రా టూర్స్ అండ్ ట్రావెల్స్‌లో పవిత్రమైన ఉమ్రా యాత్ర చేయడానికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆదివారం బయలుదేరారు. ఈ సందర్భంగా టూర్స్ నిర్వహకులు ముఫ్తి సయ్యద్ సలీం బుఖారి మాట్లాడుతూ పవిత్రమైన ఉమ్రా యాత్ర చేయడం ఎంతో అదృష్టమని, ఉమ్రా యాత్రలో ప్రపంచ శాంతి కోసం ప్రార్థనలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ముస్లిం ప్రముఖులు, ఉమ్రా యాత్రికులు పాల్గొన్నారు.



బండి సుమంత్ కుమార్‌ను అభినందిస్తున్న జకరయ్య, మార్తమ్మ

యూత్ కాంగ్రెస్ ఎన్నిక హర్షణీయం

ప్రజాశక్తి - కడప

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా బండి సుమంత్ కుమార్ ఎన్నిక కావడం హర్షణీయమని ఎపిసిసి డెలిగేట్ బండి జకరయ్య, కడప మండలం మాజీ వైస్ ప్రెసిడెంట్ బండి మార్తమ్మ అన్నారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన యూత్‌కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బండి సుమంత్ కుమార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బొజ్జా తిరుమలేష్ ఎన్నిక పట్ల నగరంలోని అశోక్ నగర్ యూత్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ నగర్ లో బాణాసంచా పేల్చి పూలమాలలు, బొకేలతో సత్కరించి దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బండి సుమంత్‌కుమార్ మాట్లాడుతూ దేశ రాజకీయాలలో ఎంతో చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన ఇండియన్ యూత్ కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించామని తనపై నమ్మకం ఉంచి రాష్ట్రంలోనే అత్యధిక ఓట్లతో జిల్లా అధ్యక్షుడిగా తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా బాధ్యతాయుతంగా పనిచేస్తూ జిల్లాలో యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాన్నారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తానని, 2024 లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కడప జిల్లా యూత్ కాంగ్రెస్ లక్ష్యమని పేర్కొన్నారు. తనతోపాటు ఎన్నికైన అన్ని నియోజకవర్గాల అధ్యక్షుడికి జిల్లా కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నేతలు నరసింహ, పవన్, సాయి మరియు అశోక్ నగర్ యూత్ పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హరిప్రసాద్

అచ్చెన్నాయుడుపై అక్రమకేసు ప్రభుత్వ దుశ్చర్య

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రభుత్వ వైఫల్యాలు, చేస్తున్న ఆరాచకాలను ప్ర త్యక్షంగా తెలుసు కునేందుకు టిడిపి జాతీ య ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో పోలీసులు విధులు నిర్వహించకుండా చోద్యం చూస్తున్న తీరును వెల్లడించిన రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమని ఆ పార్టీ నాయకులు హరిప్రసాద్, పీరయ్య విమర్శించారు. ఆదివారం హరి టవర్స్‌లో విలేకర్ల సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు జనం పోటెత్తితే తొక్కిసలాట జరగకుండా నియంత్రించాల్సిన పోలీసులు ఉత్సవ విగ్రహాల్లా దూరంగా నిలుచుకోవడం సిగ్గు చేటన్నారు. ఈ విషయాన్ని అచ్చెన్నాయుడు తన ప్రసంగంలో పేర్కొన్నారని, వాస్తవం చెప్పారని ఆయనపై అక్కసుతో ప్రభుత్వ ప్రోత్సాహంతో అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు టీడీపీ నేతలే కాక సాధారణ కార్యకర్తలు కూడా భయపడరని, ఈ వాస్తవం వైసీపీ నేతలు గుర్తుంచుకోవాలన్నారు. లోకేష్ పాదయాత్రతో వైసీపీ భూస్థాపితం కావడం తథ్యమని పేర్కొన్నారు.

మంచి బౌలర్ల కోసం టాలెంట్ హంట్

కడప : మంచి బౌలర్ల కోసం టాలెంట్ హంట్ ఫిబ్రవరి 1న నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎ.రెడ్డి ప్రసాద్, డిసిఎ ఎస్. కాజా మైనుద్దీన్ తెలిపారు. అండర్ -12, 14, 16, 19 ఏజ్ గ్రూపులలోని బౌలర్ల కోసం నిర్వహించనున్నామని తెలిపారు. ఆసక్తిగల క్రికెట్ బౌలర్లు తమ పేర్లను 9052004338లో సంప్రదించి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని కోరారు. బౌలింగ్‌లో మంచి ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి వారికి సీనియర్ ఐపీఎల్ క్రీడాకారులచే శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని కొత్త బౌలర్లు

గండికోటలో 'భారతీయుడు -2' సందడి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రజలకు అభివాదం తెలియజేస్తున్న కమలహాసన్

ప్రపంచ పర్యాటక స్థలంగా పేరు ప్రఖ్యాతలు పొందుతున్న గండికోటలో ఆదివారం 'భారతీయుడు-2' సినిమా చిత్రీకరణ ప్రారం భమైంది. ఆదివారం కావడంతో ఎక్కడెక్కడ నుంచో పర్యాటకులు, సినీ ప్రియులతో గండికోట ప్రాంతం కిక్కిరిసిపోయింది. షూటింగ్‌లో కథానాయకుడు కమలహాస్‌తో మార్కెట్‌లో జరిగే సన్నివేశాలను డైరెక్టర్ శంకర్ చిత్రీకరించారు. బ్రిటీష్ కాలం నాటి దుస్తులు, పాత కాలం బండ్లు, కూరగాయలు, పశువులు ఉండే ప్రాంతంగా గండికోట ప్రధాన ముఖద్వారం వద్ద సెట్టింగ్‌లు వేశారు. వచ్చిన పర్యాటకులు షూటింగ్ వద్ద ఫొటోలు తీస్తుంటే సెక్యూరిటీ తీయకూడదని, లీక్ చేయకూడదని అడ్డుకున్నారు.

హన్నమ్మ ఆస్పత్రి ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆస్పత్రి ప్రారంభంలో డిప్యూటీ మేయర్ శాప్ డైరెక్టర్ నిత్యానంద రెడ్డి, డానియేల్

కడప రూరల్ ప్రాంత ప్రజల కోసం హన్నమ్మ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి మేయర్ నిత్యానందరెడ్డి, శాప్ డైరెక్టర్ డానియేల్ అన్నారు. ఆదివారం నగరంలోని వాల్మికనగర్‌లో డాక్టర్ శామ్యూల్ చక్రవర్తి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హన్నమ్మ ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర పరిధిలో ఉన్నా వాల్మికి నగర్ వాసులకు వైద్య సేవలు దూరంగా ఉన్నాయన్నారు. ప్రజల అవసరాలను గుర్తించిన వైద్యులు శామ్యూల్ చక్రవర్తి వాల్మిక నగర్, అంగడి వీధి, బాకరపేట, మామిళ్లపల్లె, తెలుగుగంగ కాలనీ, సాయి ప్రతాప్ నగర్, రైల్వేకాలనీ వాసులకు వైద్య సేవలను అందు బాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. మెరుగైన వైద్యం కోసం ప్రజలు పట్టణాల్లో కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా అవసరమైన వైద్య సేవలు ఆసుపత్రి ద్వారా అందుబాటులోకి వచ్చాయన్నారు. సమీప గ్రామల ప్రజలందరు వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతులు కావాలని సూచించారు. ఎల్ఐసి మోజేస్ ఆధ్వ ర్యంలో బెతనీయ ఫాదర్ భాస్కర్ ప్రార్థనలు నిర్వహించి ఆశీర్వ దించారు. కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు మేసా రాజశేఖర్, మెవరిక్స్ లెవన్ క్రికెట్ టీం కెప్టెన్ డేవిడ్ రాజు, సభ్యులు, వినోద్, సివిల్ కాంట్రాక్టర్ సుమిత్ర, బంధువులు, స్థానికులు పాల్గొన్నారు.

జనహితాన్ని కాంక్షించే రచనలతోనే సమాజ ప్రగతి

ప్రజాశక్తి - కడప అర్బన్

జన హితాన్ని కాంక్షిస్తూ అభ్యుదయ ఆలోచనల వైపు సమాజాన్ని తీసుకువెళుతున్న అభ్యుదయ రచయితల సంఘం పాత్ర ప్రశంసనీయమని మానస సంస్థల అధినేత లయన్ కె.చిన్నపరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జిల్లా శాఖ మహాసభలు ఆదివారం సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో అరసం జిల్లా అధ్యక్షులు ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. లయన్ కె. చిన్నపరెడ్డి మాట్లాడుతూ అభ్యుదయ కవులకు నిలయం కడప అని కత్తితో సాధించలేనిది కలంతో సాధించవచ్చు అని తెలిపారు. పెరిగిపోతున్న సాంకేతికత ప్రభావంతో మానవ సంబంధాలు మృగ్యమైపోతున్న రోజుల్లో పిల్లలకి పుస్తకాలు చదవడం అలవాటు తప్పిందన్నారు. ఆలోచనలను అక్షరగతం చేయడం పిల్లలకు అలవాటు చేయవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. డాక్టర్ నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ సాహిత్యం సమాజంలో మార్పును తెస్తుందన్నారు. పిల్లలను సాహిత్యం వైపు మళ్లించే దిశగా పద్య పఠనం, కవిత్వ రచన, కథ చెప్పడంలో పోటీలు నిర్వహించమన్నారు. విశిష్ట అతిథి రచయిత్రి డాక్టర్ వి. సంజీవమ్మ, ఆకాశ వాణి మాజీ స్టేషన్ డైరెక్టర్ డాక్టర్ డాక్టర్ తక్కోల మాచిరెడ్డి, విద్యా సాధన విద్యాసంస్థల అధిపతి అక్బర్ ఖాన్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం కథ, కవిత్వం, పద్య పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న మానస చిన్నపరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ

బకాయిలను వెంటనే చెల్లించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉపాధ్యాయులు భవిష్యత్ అవసరాల కోసం దాచుకున్న పిఎఫ్, ఏపీ జిఎల్ఐ బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం యుటిఎఫ్ భవన్‌లో పెండ్లిమర్రి, ఒంటిమిట్ట, ఖాజీపేట మండలాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలామంది ఉపాధ్యాయులు అనారోగ్యాలతో బాధపడుతూ వైద్య చికిత్సలు చేయించుకోవడానికి అప్పులు తెచ్చుకుని వడ్డీలు కట్టుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ఆ అప్పులను చెల్లించడానికి తాము దాచుకున్న పిఎఫ్, ఏపీ జి ఎల్ ఐ డబ్బులు పొందడానికి అవకాశం లేకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని చెప్పారు. దీంతో ఎంతోమంది మనోవేదనకు గురవుతున్నారని చెప్పారు. రెండేళ్లుగా బకాయిలు పేరుకుపోయి ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం శోచనీయమన్నారు. సరెండర్ లీవ్ బిల్లులకు సంబంధించి ట్రెజరీలకు బిల్లుల సబ్మిట్ చేసి రెండు, మూడు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ ఆ బిల్లులకు సంబంధించిన డబ్బులు అకౌంట్లో జమ చేయడం లేదని తెలిపారు. ఇంతటి దుర్మార్గపూరితంగా గతంలో ఏ ప్రభుత్వం వ్యవహరించలేదని పేర్కొన్నారు. సిపిఎస్ ఉపాధ్యాయులకు సంబంధించిన బకాయిలను ఎన్ఎస్‌డిఎల్‌కు చెల్లించకుండా వేల కోట్ల రూపాయలు ప్రభుత్వమే వాడుకుని సిపిఎస్ ఉపాధ్యాయులకు మొండిచేయి చూపిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ఇలాంటి మొండి వైఖరితో ముందుకు వెళితే భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వారు దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కోశాధికారి నరసింహారావు, జిల్లా కార్యదర్శులు మస్తానయ్య, దావుద్దీన్, నాయకులు సి.వి. రమణ, సుబ్బారెడ్డి, జావేద్, సూర్య కుమార్, శివ శంకర్, రఫిక్, శ్యాంసుందర్, గోపీనాథ్, మస్తాన్ బాషా, నాగశేషుడు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం

బద్వేలు : విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం బద్వేల్‌లోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ బద్వేల్ మండల అధ్యక్షులు టి.శివప్రసాద్ అధ్యక్షతన బద్వేలు, గోపవరం మండలాల కౌన్సిల్ సమావేశాలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక వాగ్దానాలు చేశారని, అధికారంలోకి వస్తే వారంలోపే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తానని పూర్తిగా విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. వారంలోపు రద్దు చేస్తామన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అలాగే కొనసాగుతోందని తెలిపారు. జిపిఎస్ పేరుతో ఉద్యోగులను మరోసారి వచించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఒక పక్క నాడు-నేడు అమలు పేరుతో పాఠశాలలను అభివృద్ధిపరుస్తామని పేర్కొంటూనే మరొక పక్క పాఠశాలను మూసివేసే కుట్రలు చేయడం దుర్మార్గమన్నారు. ఉద్యోగులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఎపిజిఎల్ఐ డబ్బులను సైతం ఇతర అవసరాల కోసం ప్రభుత్వం వాడుకోవడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఫిబ్రవరిలో నిర్వహించబోయే జిల్లా కౌన్సిల్, మార్చి లో జరగనున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల హక్కుల సాధనకు రాజీలేని సమరశీల పోరాటాలు రూపొందిస్తామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి.గురు ప్రసాద్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్. శశిధర్ కుమార్, బద్వేల్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు టి.శివప్రసాద్, బి.వి.శ్రీనివాసులురెడ్డి, ట్రెజరర్ ఎ.గుర్రయ్య, గోపవరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీర దాసరి క్రిస్టఫర్, సి.కంచిరెడ్డి, ట్రెజరర్ ఎం.రామచంద్రయ్య, ప్రధానోపాధ్యాయులు ఎ.వి.రమణయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు పి.చక్రపాణి, పి.వి.చంద్రశేఖర్, ఎం.దస్తగిరి, కె.థామస్ ఫ్రాన్సిస్ బాబు ఎం.అంకయ్య, టి.వి.సుబ్బారావు పాల్గొన్నారు.

జెఎల్ఎం గ్రేడ్ - 2ను ఒకే శాఖలో ఉంచాలి

కడప అర్బన్ : జెఎల్ఎం గ్రేడ్ - 2 ఒకే శాఖలో ఉండేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని గ్రామవార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లా యిస్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం వైఎస్ఆర్ ఆడిటోరియంలో అసోసియేషన్ జిల్లాస్థాయి సదస్సు నిర్వహించారు. సదస్సుకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ రాష్ట్ర కో- చైర్మన్ లెక్కల జమారెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెఎల్ఎం గ్రేడ్ - 2 గ్రామ, వార్డు సచివాలయ, విద్యుత్ అధికారుల మధ్య నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎంపిడిఒలు ఆఫీసు పనివేళలో బయోమెట్రిక్ వేయాలని హుకుం జారీ చేస్తున్నారని చెప్పారు. కొన్నిచోట్ల తాము చెప్పిన పనులు చేయాలని ఆదేశిస్తున్నారని పేర్కొ న్నారు. లేకుంటే షో కాజు నోటీసులు ఇస్తున్నారని తెలిపారు. రెండు శాఖల మధ్య జెఎల్ఎం గ్రేడ్ - 2 సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. 24 గంటలు పని చేయించుకుంటూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని విమర్శించారు. బేసిక్ ఇతర అలవెన్సులు చెల్లించి పనిచే యించుకోవాల్సి ఉన్నప్పటికీ సచివాలయ వేతనాలు ఇస్తూ ఎక్కువ పని చేయించుకుంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే వందమంది జెఎల్ఎం గ్రేడ్ 2 ఉద్యోగులు మరణించారని, 200 మందికి పైగా అన్న వైకల్యం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

చిన్న విషయాలకు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఎస్ఐ శివప్రసాద్ సూచించారు. మండలంలోని కలమల్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిన్నదండ్లూరు గ్రామంలో ఆదివారం ఎస్ఐ తన సిబ్బందితో కలిసి నాకా బంది నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇల్లు, పొలాలు, కలాలు అణువణువునా తనిఖీలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొడవలకు, ఫ్యాక్షన్‌కు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దాతల సాయం మరువలేనిది

ప్రజాశక్తి- కలకడ

దాతల సాయం ఎప్పటికీ మరువలేనివని మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య కొనియాడారు. ఆదివారం మండల కేంద్రమైన కలకడలో మానవతాసేవాసంస్థ కార్యాలయంలో నెలవారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సేవ చేయాలనే ఉద్దేశంతో నెలకొల్ప బడిన మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ అంచెలంచెలుగా ఎదుగుతూ సహాయానికి చిహ్నంగా నిలిచింద న్నారు. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ పోతువారిపల్లికి చెందిన చందు సంస్థకు రూ.1లక్ష విరాళాన్ని అందించారని తెలిపారు. విరాళం ఇచ్చిన దాత చందు తాత నారాయణనాయుడు జ్ఞాపకార్థం విరాళంగా ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ డబ్బులతో భవననిర్మాణం మరమ్మతులు ప్రహరీగోడ, మౌలికవసతుల రూపకల్పన చేయిస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, కార్యదర్శి సయ్యద్ సాహెబ్, కోశాధికారి లక్ష్మన్న, సభ్యులు పివి.నాయుడు, బాబురెడ్డి, రమణ, జీవి, వెంకటేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **గాలివీడు :** గాలివీడు మానవతాసంస్థకు సుబ్బారెడ్డి కుమార్తె రజిని శాంతిరథం సమకూర్చారని సంస్థ చైర్మన్ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వేరుశనగ బిల్లు ఆవరణంలో ఏర్పాటుచేసిన మానవతా సంస్థ సమావేశంలో కన్వీనర్ కానాల శివారెడ్డి మాట్లాడుతూ మానవత సంస్థ ఆధ్వర్యంలో మూడు బాడీ ఫ్రీజర్ మండలంలో పనిచేస్తున్నాయని అన్నారు. శాంతి రథం లేకపోవడంతో దాత రజిని సహకరించి శాంతి రథం సకూర్చారని, ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మానవతా సభ్యులు చంద్రారెడ్డి, ట్రెజరర్ చంగల్‌రాజు, డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, ఇపి హెల్త్ శంకర్, మాజీ అధ్యక్షులు నరసింహులు, దామోదర ఇసి ఎమర్జెన్సీ భాస్కర్, ఎసి రెడ్డి, షామీర్‌భాష, మహబూబ్‌బాషా, ప్రభాకర్ సుధాకర్, గోపనపల్లి, అంజి పాల్గొన్నారు.

కంది పంట దగ్ధం

ములకలచెరువు : పిటిఎం మండలంలోని కందుకూరు పంచాయతీలో నిమ్మ కాయల ఒడ్డు వద్దనున్న మూడు ఎకరాల్లో సాగుచేసిన కందిపంట శనివారం రాత్రి అగ్నికి ఆహుతి అయ్యిందని బాధిత రైతు సుధాకర తెలిపారు. బాధితుడి వివరాల మేరకు సత్యసాయి జిల్లా ఎరబల్లికి చెందిన సీతారామప్ప కుమారుడు సుధాకర కందుకూరు గ్రామం వద్ద ఉన్న మూడు ఎకరాల పొలంలో కంది పంటను సాగు చేసినట్లు తెలిపారు. శుక్రవారం పంటను కోసి తేమ ఆరాడానికి పొలంలో వదిలి వెళ్ళినట్లు చెప్పారు. శనివారము రాత్రి అకస్మాత్తుగా మంటలు చెలరేగి కందిపంట కాలిపోయిందన్నారు. పొలంలో ఉన్న పైపులు కాలిపో వడంతో లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా సంపతికోట పంచాయతీ ముంత పోగులపల్లికి చెందిన రవి తమ ఇంటివద్ద ఉన్న గడ్డివామి దగ్ధమైనట్లు చెప్పారు. గ్రామస్థులు మంటలను అదుపుచేసినట్లు చెప్పారు.

పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి-నందలూరు

పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యా సంవత్సరంలో పదవతరగతి విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమం ఆదివారం జరిగింది. సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు కృష్ణయ్య, చెంచునాగయ్య, రామ సుబ్బన్న, వెంకటసుబ్బయ్య, జయరామ్‌రాజు, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, హనుమంతరావు, ముంతా నర్సయ్య, సుబ్బ రాయుడు లను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పాఠశాల అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు నడివీధి సుధాకర్, షఫీ, నరేంద్ర, హెచ్‌డి. ప్రసాద్, నాగయ్యలను అభినందించారు.

ఇడుపులపాయకు పాదయాత్ర ప్రారంభం

ప్రజాశక్తి - గాలివీడు

మండలంలోని గోరాన్ చెరువుపంచాయతీ కరిమిరెడ్డిగారిపల్లికి చెందిన వైసిపి యువనాయకుడు కసిరెడ్డి వెంకటశివారెడ్డి ఆదివారం వెలిగల్లు జలాశయం నుంచి ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్ వరకు పాదయాత్ర చేపట్టారు. వెలిగల్లు ప్రాజెక్టులో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పాదయాత్రను వైస్ ఎంపిపి మిట్టపల్లి యధుబూషణ్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటశివారెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి చేసిన పాదయాత్రను స్ఫూర్తిగా తీసుకొని పాదయాత్రను చేపట్టానని తెలిపారు. ఈ ప్రాంతంలో వెలిగల్లు జలాశయం ఏర్పాటు చేసి జాతికి అంకితం చేసిన ఆయ నకే దక్కుతుందన్నారు. ముస్లిం మైనార్టీ నాయకుడు ఎస్‌కె.ఖాదర్ మోది న్, నూలివీడు సర్పంచ్ ఉమాపతిరెడ్డి, ఎంపిటిసిలు చంద్ర ప్రకాశ్ రెడ్డి, గాలి శ్రీనివాసులు, బొర్రెడ్డిగారిపల్లి వైస్‌సర్పంచ్ మన్సూర్‌బాషా, గోరాన్‌చెరువు సర్పంచ్ వెంకటాద్రి, వెలిగల్లు యువనాయకుడు వెంకట్రామిరెడ్డి, శంకర్‌నా యుడు, మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచులు, వైసిపి కార్యకర్తలు 500 మంది పాదయాత్రలో పాలొన్నారు. పాదయాత్రలో సంఘీభావం తెలి పారు.

విద్యార్థులు పోటీతత్వం పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - నందలూరు

నేటి పోటీ ప్రపంచంలో ఏ రంగంలోనైనా రాణించాలంటే పోటీ తత్వం పెంపొందించుకున్నప్పుడు సాధ్యమవుతోందని, విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉపాధ్యాయులు జితేంద్ర, రౌఫ్‌బాషాలు తెలిపారు. స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ స్కౌట్‌గ్రూప్ 24వ వార్షి కోత్సవం సందర్భంగా రైల్వే కళ్యాణమండపంలో ఆదివారం రాజం పేట పార్లమెంటు స్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లా డుతూ క్విజ్ పోటీలలో పాల్గొనడం వలన ఉద్యోగ సంబంధిత పోటీ పరీక్షలలో రాణించవచ్చనన్నారు కార్యక్రమంలో స్వర్ణాంధ్ర సంస్థ అధ్యక్షులు వేపగుంట సామ్రాజ్, ఉపాధ్యాయులు రాధిక, శౌరి పాల్గొన్నారు.

కంటి పరీక్షా శిబిరం విజయవంతం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు తాలూక ఎన్‌జిఒ అధ్యక్షుడు రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌జిఒ హోంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి పరీక్షాశిబిరం విజయ వంతమైంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పరీక్షలు చేయించుకున్నారు. పట్టణానికి చెందిన ప్రముఖ కంటివైద్య నిపుణులు డాక్టర్ రామమునిరెడ్డి 52 మందికి పరీక్షలు నిర్వహించారు. 10 మందికి కెటరాక్ట్ ఆపరేషన్లు అవసరమన్నారు. మిగిలిన వారికి అన్ని పరీక్షలు నిర్వహించి 24మందికి కళ్లద్దాలు రాశారు. ఈ సందర్భంగా వైద్యులు రామమునిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి జాగ్రత్తల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా మధుమేహవ్యాధి గ్రస్తులు తరచూ కంటి పరీక్షలు చేయించుకుంటూ ఉండాలన్నారు.


కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ రామమునిరెడ్డి

'బలవంతపు భూ సేకరణ ఆపాలి'

ప్రజాశక్తి - చాపాడు

గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం బలవంతపు భూ సేకరణ ఆపాలని, భూ నిర్వాసిత రైతులకు న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ద్వారకానగర్ గ్రామంలో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవేకు భూ ములు పోతున్న రైతుల పంట పొలాలను ఆది వారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు తమకు పరిహారం బహిరంగ మార్కెట్లో ఎకరా రెండు కోట్లకు పైగా ఉందని అన్నారని తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న నష్టపరి హారం కనీసం ఎకరాకు రూ.కోటి అయినా ఇస్తేనే భూములు ఇస్తామని ఆ గ్రామ రైతులు రైతు సంఘం నాయకులు దృష్టికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలని, బిటి రోడ్లుగా వేయాలని కోరారు. గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో భాగంగా ద్వారకా నగర్‌లో ఇంటర్ ఛేంజ్ రోడ్డు కోసం 93 ఎకరాలు తీసు కుంటున్నారని, అయితే వాస్తవానికి అంత భూమి అవసరం లేదన్నారు. 20 ఎకరాలు అయితే సరిపోతుందని ఆ గ్రామ రైతులు తమ దృష్టికి తెచ్చారని ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. చెట్లు, షెడ్లు, బోర్లకు తగిన పరిహారం అందిం చాలన్నారు. భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించకుండా హైవే పనులు జరగని వ్వబోమని చెప్పారు. రైతులకు న్యాయం చేయ కుండా పనులు చేపడితే అడ్డుకుంటామని హెచ్చ రించారు. గ్రామసభలలో రైతుల అంగీకారం మేరకే భూములు తీసు కోవా లని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి, మైదు కూరు సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్, నాయ కులు సుబ్బరాయుడు, రాయప్ప, రైతులు పాల్గొన్నారు.

కొలతలు వేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

జగన్ పాలన పారదర్శకం : ఎమ్మెల్యే

మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన పారదర్శకమని ఎమ్మెల్యే రాచమల్లు శివచంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం కొత్తపల్లె పంచాయతీలో చేపట్టిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు, సర్పంచు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులకు అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ జగన్ పాలనలో పలు సంక్షేమ పథకాలు అందాయని హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, సర్పంచు ప్రతి ఇల్లు తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని, పరిష్కారానికి అక్కడికక్కడే చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచనతో పరిపాలన చేసిందన్నారు. నేడు జగనన్న ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ధి చేకూర్చుతోందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కన్వీనర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, కౌన్సిలర్ వరి కూటి ఓబులరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

యువతను నమ్మించి మోసగించిన సిఎం : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యువతను నమ్మించి మోసగించారని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి తన ఎన్నికల మేనిఫెస్టోలో యువతకు సంబంధించి మూడు ప్రధాన హామీలను ఇచ్చారన్నారు. తాము అధికారంలోకి వస్తే ప్రత్యేకహోదా సాధించి ఉద్యోగాల విప్లవం తీసుకొస్తామని జగన్ పేర్కొన్నారని తెలిపారు. ఖాళీగా ఉన్న 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారని అన్నారు. ప్రతి ఏడాది జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. జగన్ మాటలకు యువత నమ్మి వైసిపికి ఓటేశారన్నారు. అధికారంలోకి వచ్చాక జగన్ మాట తప్పి, మడమ తిప్పారని విమర్శించారు. గోరుచుట్టు మీద రోకటి పోటులా ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ గరిష్ట పరిమితిని 60 నుండి 62కు పెంచారన్నారు. నిరుద్యోగ భృతి తీసేశారన్నారు. బడ్జెట్ కేటాయింపులు కూడా తగ్గించారన్నారు. స్వయం ఉపాధి పథకాలు రద్దు చేశారని ఆరోపించారు. ప్రత్యేకహోదా సాధించి ఉద్యోగాల విప్లవం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల గరిష్ఠ పరిమితి 62 నుండి 60 సంవత్సరాలకు తగ్గించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రతి ఏడాది జనవరి 1న జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని కోరారు. బడ్జెట్‌లో యువజన సంక్షేమానికి 3 శాతానికి పెంచాలన్నారు. నెలకు రూ.2000 వేలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వయం ఉపాధి పథకాలను ఎక్కువ సంఖ్యలో చేపట్టాలని కోరారు.

రాజారావుకు మొల్ల సాహితీ సేవా పురస్కారం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

హైదరాబాద్‌కు చెందిన పద్యకవి, ఛందస్సు సవ్యసాచి విద్వాన్ చక్రాల లక్ష్మీకాంత రాజారావుకు ఆదివారం మొల్ల సాహితీ సేవా పురస్కారం ప్రదానం చేశారు. శతావధాని నరాల రామారెడ్డి సాహితీ సేవ కార్యాల యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ మహా కవయిత్రి మొల్ల సాహితీపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా తెలుగుభాషకు, పద్య కవి త్వానికి ఎనలేని సేవలందించినందుకుగాను ఈ పురస్కారం ప్రదానం చేశామన్నారు. రామారెడ్డి మాట్లాడుతూ చక్రాల సుకవి అని తెలుగు సాహి త్యంలో లబ్ధప్రతిష్టులన్నారు. పుట్టపర్తి సాహితీ పీఠం కార్యదర్శి జింకా సుబ్ర హ్మణ్యం మాట్లాడుతూ లక్ష్మీకాంత రాజారావుకు ఉభయ రాష్ట్రాల్లో ఎంతో మంది సాహితీ బంధువులున్నారన్నారు. ఈ పురస్కారం కింద నగదు పారితోషికం, శాలువా, మొల్ల జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.

రాజారావును సత్కరిస్తున్న ప్రముఖులు

దిగుబడి తగ్గినా.. ధరలు ఆశాజనకం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో రబీ సీజన్‌లో సాగు చేసిన వేరుశనగ పంటను రైతులు ముమ్మరంగా నూర్పిడి చేస్తున్నారు. వెదురూరు, రాజుపాలెం, నరహరిపురం, తిప్పిరెడ్డిపల్లె, మిత్రాయపల్లె గ్రామాల పరిధిలో దాదాపు 2200 ఎకరాల్లో వేరుశనగ పంటను రైతులు సాగు చేశారు. ప్రస్తుతం పంట పూర్తికావడంతో నూర్పిడి చేస్తున్నారు. ఇప్పటికే చాలా వరకు నూర్పిడి పనులు పూర్తయ్యాయి. కొంతమంది రైతులు కూలీలతో నూర్పిడి పనులు చేయిస్తుండగా, మరికొంతమంది కూలీలతో వేరుశనగ పంటను పీకించి, యంత్రాల ద్వారా కాయలను నూర్పిడి చేయిస్తున్నారు. కూలీలకు ఒక బస్తా వేరుశనగ కాయలు నూర్పిడి చేసినందుకు రూ.700 చెల్లిస్తున్నారు. ఎకరా పంట నూర్పిడి చేసినందుకు యంత్రానికి రూ.6వేలు ఖర్చు అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఎకరా పంట పూర్తిగా నూర్పిడి చేసేందుకు రూ.13వేలు ఖర్చవుతుందని రైతులు అంటున్నారు. పెన్నా తీరంలో నదీ ప్రవాహానికి దెబ్బతిన్న భూముల్లో దిగుబడి తగ్గినదని రైతులు చెబుతున్నారు. మిగిలిన రైతులకు దిగుబడి ఆశాజనకంగా ఉంది. ఎకరాకు 30 నుంచి 40 బస్తాల వరకు దిగుబడి వస్తోందని రైతులు తెలిపారు. ఎకరా వేరుశనగ పంట సాగుకు, ఎరువులు, మందులు నూర్పిడి వరకు రూ.40 వేల నుంచి రూ.45 వేల వరకు ఖర్చు అవుతుందని రైతులు వివరించారు. ప్రస్తుతం బస్తా ధర రూ.2,600 వరకు ఉంది. చాలా మంది రైతులు పంట పొలాల్లో వేరుశనగ కాయలు తూకాలు వేస్తున్నారు. వేరుశనగ పంట నూర్పిడి చేసేందుకు కూలీల కొరత అధికంగా ఉండడంతో చెన్నూరు, మైదుకూరు, ఖాజీపేట ప్రాంతాల నుండి ఆటోల్లో పిలిపించుకుంటున్నారు. ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వేరుశనగ పంట నూర్పిడి చేసినందుకు రూ.300కూలి ఇచ్చి, ఆటో బాడుగ చెల్లిస్తున్నట్లు రైతులు తెలిపారు. ఈ ఏడాది వేరుశనగ సాగు వల్ల మేలు జరిగిందని, అయితే చాలా వరకు సాగు ఖర్చులు పెరిగాయని రైతులు అభిప్రాయపడుతున్నారు. దళారులు ధరల్లో వ్యత్యాసం ప్రదర్శిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

తిప్పిరెడ్డిపల్లె వద్ద యంత్రంతో వేరుశనగ పంటను నూర్పిడి చేస్తున్న కూలీలు

వంతెనకు తుదిమెరుగులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు-ముద్దనూరు ప్రధాన రహదారిలో పెన్నానదిపై నిర్మించిన వంతెన ప్రారంభానికి తుదిమెరుగులు దిద్దుకుంటోంది. ఆ మేరకు రంగులు వేస్తున్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో వంతెన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి రానుంది. 2021 నవంబర్‌లో భారీగా పెన్నానదికి వరద రావడంతో ఒక పిల్లరు కుంగిపోయింది. ఈ పరిస్థితుల్లో వర్షాకాలంలో ప్రజల రాకపోకలు స్థంభించాయి. కుంగిపోయిన పిల్లరు స్థానంలో రెండు పిల్లర్లు వేసి వంతెన నిర్మాణ పనులు పూర్తి చేశారు. దాదాపు రూ.4కోట్ల 50 లక్షలతో ఈ నిర్మాణం పూర్తి చేసినట్లు జాతీయ రహదారి ఎఇఇ సురేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. పిల్లర్లపై పాత వంతెనతో కలిపేందుకు కాంక్రీట్ వేశామని ఫిబ్రవరి 4,5 తేదీకి పూర్తిగా క్యూర్ అవుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఉన్నతాధికారులు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. వంతెనను అందుబాటులోకి తెచ్చినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రంగులతో రూపుదిద్దుకుంటున్న వంతెన

ప్రారంభానికి నోచని మండల కాంప్లెక్స్ భవనాలు

నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు భాగంలో నిర్మించిన రెండు ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలు ప్రారంభానికి నోచుకునేదెప్పుడని పలువురు ప్రశ్నిస్తున్నారు. రూ.4లక్షల బిఆర్‌జిఎఫ్‌తో రెండు కాంప్లెక్స్ భవనాలను నిర్మించారు. వీటిని 2019లో ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ప్రారంభించారు. అనంతరం సంబంధిత అధికారులు ఆ భవనాలను వేలం ద్వారా బాడుగకు ఇవ్వాల్సి ఉంది. అయినా ఇంతవరకు ఆ భవనాలు తెరుచుకోలేదు. అప్పుడే వేలం వేసి బాడుగకు ఇచ్చి ఉంటే దాదాపు రెండు లక్షల రూపాయల మేర ఆదాయం వచ్చి ఉండేదని పలువురు భావిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆ భవనాలను బాడుగకు ఇస్తే ఆదాయం ఉంటుందని స్థానికులు సూచిస్తున్నారు.

విజేతగా నిలిచిన డాక్టర్స్ టీం

ఐడిపిఎస్ చైర్మన్ రోలింగ్ ట్రోఫీ విజేతగా డాక్టర్స్ టీం

ప్రజాశక్తి - చాపాడు

స్థానిక ఐడిపి ఎస్ ప్రాంగణంలో ఆది వారం నిర్వహించిన ఐడ పిఎస్ చైర్మన్ ట్రోఫీ విజేతగా డాక్టర్స్ టీం 38 రన్స్ తేడాతో సిబిఐటిపై విజయం సాధించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన డాక్టర్స్ టీం నిర్ణీత 10 ఓవర్లలో 120 రన్స్ చేసింది. డాక్టర్ నిరంజన్‌రెడ్డి రెండు ఫోర్స్ 3 సిక్స్‌లతో 39 పరుగులు, డాక్టర్ ప్రదీప్ ఎనిమిది ఫోర్‌లతో 30 పరుగులు చేసి విజయంలో కీలకపాత్ర పోషించారు. 121 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన సిబిఐటి టీం నిర్ణీత 10వ ఓవర్లలో కేవలం 82 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో డాక్టర్స్ టీం చైర్మన్ రోలింగ్ ట్రోఫీని మొదటిసారి కైవసం చేసుకుంది. ఈ టోర్నమెంట్‌లో ఉదయం జరిగిన మ్యాచ్‌లో ఐడిపిఎస్ టీచర్స్ టీంపై డాక్టర్స్ టీం గెలిచి ఫైనల్‌కు చేరగా.. ఐడిపియస్ పేరెంట్స్ టీంతో తలపడిన సిబిఐటి టీం ఫైనల్‌కు చేరుకుంది. విజేతలకు సిబిఐటి సిఇఒ డాక్టర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐడిపిఎస్ చైర్మన్ డాక్టర్ వి.జయచంద్రారెడ్డి, డైరెక్టర్ వి.లోహిత్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ రాధా ఎంకె నాయర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

స్థానిక శిల్పారామంలో ఆదివారం ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శిల్పారావంలో అటవిడుపు కార్యక్రమంలో భాగం గా నిర్వహిం చిన సాంస్కృతిక ప్రద ర్శనలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. ప్రసాద్ కోలా సౌజన్యంతో యస్. కె.డ్యాన్స్ స్టూడియో, పులి వెందుల చిన్నారులచే శార్వన్, నంద, చిట్టి డ్యాన్స్ మాస్టర్ల వారి శిష్య బృందంచే జనపదం, వెస్టన్ నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమంలో పరిపాలనా అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో చిన్నారులు

ఘనంగా బండదేవర గ్రామోత్సవం

ప్రజాశక్తి-పుల్లంపేట

స్థానిక మండల కేంద్రంలోని పుల్లంపేటలో ఆదివారం బండదేవర గ్రామోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి తరువాత అదే నెలలో మంచి రోజుచూసుకుని రజకులు అంతా కలసి బండదేవర గ్రామోత్సవం నిర్వహించడం చాలా కాలం నుంచి వస్తున్న ఒక ఆచారమని తెలిపారు. తప్పెట్లు టపాసులు మధ్య బండదేవర గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు.

నేడు వాహనాల వేలం

ప్రజాశక్తి-సుండుపల్లి

మండల కేంద్రంలోని సుండుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలను ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు ఆదేశాలమేరకు, రాయచోటి డిఎస్‌పి శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఎవరైనా వేలంలో పాల్గొనాలనుకుంటే ఉదయం 9 గంటలకు వారి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.

విజయానికి సోపానం లోకేష్ పాదయాత్ర

ప్రజాశక్తి-కురబలకోట

టిడిపి జాతీయఅధ్యక్షుడు నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు మండలంలోని టిడిపి నాయకులు మాజీ జిల్లాకమిటీ మెంబర్ జంగారాఘవరెడ్డి, మాజీ ఎంపిపి తిమ్మరాయుడు, తెట్టు మాజీ సర్పంచ్ శివనారాయణ, మాజీ ఎంపిటిసి గడ్డం నరసింహులు పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 400 రోజులు 4000 కిలోమీటర్లతో చేపట్టిన యువగళం పాదయాత్ర పార్టీ విజయానికి నాంది అని అన్నారు.కార్యక్రమంలో కురబలకోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **రామసముద్రం :** మండలంలోని కమ్మవారిపల్లి పంచాయతీ ఎర్రబోయనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మునీశ్వర స్వామి దేవాలయంలో మదనపల్లె నియోజకవర్గ టిడిపి నాయకులు శ్రీరామనేని జయరాంనాయుడు నారాలోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జేవి రమణ,మాజీ సర్పంచ్ వెంకటప్ప ,వెంకటరమణ ,చలపతి నాయుడు,మునెప్ప, విశ్వనాథ్, శ్రీనివాసులు ,వెంకటరమణ , సుధాకర్ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో పట్టణానికి చెందిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి రాటకొండ హర్షవర్ధన్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో మూడో రోజు నారా లోకేష్ వెంట నడవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ పాదయాత్రతో వచ్చే శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభంజనం సృష్టించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

క్రైం కార్నర్

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్థానిక కదిరి రింగ్ రోడ్‌లో ఆదివారం గుర్తు తెలియని వాహనం ఢీకొని సాయినాథ్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బంధువుల వివరాల మేరకు.. సాయినాథ్ పులివెందులకు వస్తుండగా కదిరి రింగ్‌రోడ్డు సమీపంలోకి రాగానే వాహనం ఢీకొంది. అక్కడే ఉన్న స్థానికులు 108 వాహనం ద్వారా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వైద్యులు కడపకు రిఫర్ చేశారు.

గాయపడిన సాయినాథ్

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో నాలుగు రోడ్ల కూడలి వద్ద లారీ ఢీకొని ఖాసీం అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఎర్రగుంట్ల వైపు నుండి తాడిపత్రి వైపు వెళుతున్న హెచ్‌ఆర్ 38ఎక్స్4061 నెంబర్ గల లారీ చిలమకూరు నాలుగు రోడ్ల కూడలిలో టివిఎస్ 50 మోటర్ సైకిల్‌పై వెళుతున్న ఖాసీం అనే వ్యక్తి పైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడి, రక్తస్రావం కావడంతో స్థానికులు 108 వాహనంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మోటరు సైకిల్‌పైకి లారీ పూర్తిగా ఎక్కడంతో నుజ్జునుజ్జు అయింది. లారీ డ్రైవర్ అక్కడి నుండి పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని లారీని స్టేషన్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తీవ్రగాయాలతో ఖాసీం

న్యాక్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

న్యాక్‌పై విద్యార్థులకు అవగాహన అవసరమని న్యాక్ కో-ఆర్డినేటర్ డి. వెంకటశివారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం న్యాక్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న విద్యార్థులందరూ న్యాక్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. న్యాక్ పరీక్షలు ఎలా రాయాలి, ఒత్తిడినుంచి ఎలా ఎదుర్కోవాలని అనే అంశాలపై కౌన్సిలర్లు డాక్టర్ మహిందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, సుచిత అవగాహన కల్పించారు. కార్యక్రమానికి సుమారు 120 మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, జాక్ట్ కరీముల్లా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కో-ఆర్డినేటర్ వెంకటశివారెడ్డి

చర్చించేనా!

- సా..గుతున్న ఉక్కు పరిశ్రమ ఏర్పాటు
- అన్నమయ్య నిర్వాసితుల స్వాంతనేదీ
- 'కొప్పర్తి' పైప్‌లైన్ ఏర్పాటు ఎప్పుడో?!
- నేడు జడ్‌పి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - కడపప్రతినిధి

జిల్లా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో చర్చించడంపై ప్రజానీకం దృష్టి నిలిపింది. ప్రతి పక్ష టిడిపి నుంచి పాలకపక్షం తప్పిదాలను నిలదీసే అవకాశాలు తగ్గిన నేపథ్యంలో సమగ్ర చర్చ దేవతా వస్త్రంలా మారిన సంగతి తెలిసిందే. జిల్లా ప్రధానంగా వ్యవసాయాధికారి ప్రాంతం. ఇటువంటి జిల్లాలో రబీలో సాగు నత్తనడకన సాగుతుండడం, ఎరువులు కొరత ఏర్పడినట్లు రాష్ట్ర సమీక్షా సమావేశంలో వెల్లడి కావడం ఆందోళన కలిగిస్తోంది. దీంతోపాటు ఉమ్మడి జిల్లాలోని అన్నమయ్య, గండికోట నిర్వాసితుల మొర, పింఛా, ఎల్‌ఎస్‌పి గేట్ల మరమ్మతులు, సర్వరాయ సాగర్, బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ల లీకేజీ, యురేనియం పైప్‌లైన్ పనుల పురోగతిపై ప్రధానంగా చర్చించాల్సి ఉంది. 2021 నవంబర్ వరదల్లో అన్నమయ్య రిజర్వాయర్ మట్టి కట్ట తెగిన సందర్భంగా సుమారు ఆరు గ్రామాల ప్రజానీకం నిర్వాసితులుగా మారిన సంగతి తెలిసిందే. అప్పట్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిర్వాసితులను ఆదు కుంటామని హామీనిచ్చారు. ఇప్పటికీ హామీలో ఆశించిన పురోగతి కనిపించ లేదు. ఇదిలాఉండగా పింఛా, ఎల్‌ఎస్‌పి గేట్లకు మరమ్మతులు, సర్వరాయసాగర్, బ్రహ్మంసాగర్ లీకేజీల పరిష్కారం, యర్ర బల్లి - పార్నపల్లి పైప్ లైన్ పనుల్లో ఆలస్యం కారణంగా యురే నియం నిర్వాసిత గ్రామాలకు తాగునీటి సమస్య ఎప్పటికి పరిష్కారమవుతుందో సమాధానం రాబట్టాల్సి ఉంది. ప్రతియేటా వర్షాకాలంలో వచ్చే వరదల నుంచి బుగ్గవంక పరీవాహక ప్రాంతాల పరిరక్షణపై దృష్టి సారించాల్సి ఉంది. గండికోట నిర్వాసితులకు రూ.ఏడు లక్షల పరిహారానికి అదనంగా మరో రూ.మూడు లక్షలను అందిస్తామని ఇచ్చిన హామీని నిలుపుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తు ఒడడం ఆం దోళన కలిగిస్తోంది. ఉమ్మడి కడప జిల్లాకు జీవనాడిగా పేర్కొంటున్న ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పనుల ప్రారంభం ఊరిస్తూనే ఉంది. 2019 సార్వత్రిక ఎన్నికల ముంగిట వైసిపి అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ అమలుకు నోచుకో లే దు. జనవరి చివరి వారంలో జెఎస్‌డబ్ల్యూ సంస్థ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పనులను ప్రారంభిస్తామని ప్రకటించిన హామీ వాయిదాల మీద వాయిదాలు పడుతూనే ఉంది. దీనికితోడు కొప్పర్తి పారిశ్రామికవాడలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన నీటి సర ఫరా పైప్‌లైన్ ఏర్పాటుకు ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఫలితంగా జిల్లాలోని డివైఎఫ్‌ఐ వంటి యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక హెూదా సాధన సమితి సమరయాత్ర 2. 0 ప్రారం భమైంది. దీనికి తోడు 15 ఫైనాన్స్ నిధుల్లో 60 శాతం కరెంటు ఛార్జీలను మళ్లించ డంపై సర్పం చుల్లో ఆగ్రహం వ్యక్తమవు తోంది. దీంతోపాటు జిల్లాలోని 24 సిపిడబ్ల్యు స్కీములకు సుమారు ఆర్నెళ్ల కిందట నిర్వహించిన టెండర్లలో సుమారు ఆరు నుంచి ఎని మిది స్కీములకు లెస్‌తో దక్కిం చుకున్న కాంట్రాక్టులను టెండర్‌దా రులకు కట్టబె ట్టకుండా కె2 పేరుతో తమ అస్మదీయులకు కట్ట బెట్టడం, బిల్లుల చెల్లింపులు చేయడంలో రాజకీ యం చేయడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగిస్తోంది.

వరదల్లో కొట్టుకుపోయిన అన్నమయ్య కట్ట (ఫైల్‌ఫొటో)

ప్రజల ఆస్తులు 'కార్పొరేట్' స్వాహా

ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె . ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

దేశ ప్రజల ఆస్తులను కార్పోరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టే విధంగా మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన 'చలో ఢిల్లీ సన్నాహక' సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆదానీ సామ్రాజ్యం కుప్పకూలిపోతుందని, రూ.10 లక్షల కోట్లు ఆవిరి అయిపోయిందని, 18 వేల కోట్ల ఎల్ఐసి దివాలా తీయించారని, ప్రజల సొమ్మును ఆదానికి దోచి పెట్టారని విమర్శించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. అవుట్ సోర్స్, కాంట్రాక్టు ఉద్యోగులకు, స్కీం వర్కర్లకు వేతనాల పెంచలేదన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పోరాటం ద్వారా వచ్చిన 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లు మార్చి పెట్టుబడి దారు లకు అనుకూలంగా చేశారని విమర్శించారు. ఎనిమిది గంటల పనిని 12 గంటలకు చేశారని, సమ్మె చేసే హక్కును, సంఘం పెట్టుకునే హక్కును లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర లేకుండా, పనిముట్లు ఎరువులు ధరలు పెంచారన్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశాన్ని కేంద్రంలో మతోన్మాద బిజెపి పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ లాంటి మత రాజ్యాలుగా మార్చాలని ప్రయత్ని స్తున్నారని తెలిపారు. ఏ మతం జోక్యం లేకుండా లౌకిక దేశంగా ఉండాలని కోరారు. వామ పక్షాలు తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వర్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్లో నిధులు కోత విధిస్తున్నారని, ఉపాధి కూలి రూ.600 పెంచాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని, పట్టణాలకు విస్తరించాలని, కోరారు. విద్యుత్ సంస్థల ప్రయివేట్ పరం చేయటం, రాష్ట్రంలో విద్యుత్తు ఛార్జీలు పెంచి స్మార్ట్ మీటర్లు పెట్టడం, రైతులు, ప్రజల పైన భారాలు మోపడం కోసమని హెచ్చరిం చారు. కార్మిక, రైతు కూలీ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న నిర్వహించబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్, జిల్లా ఉపాధ్యక్షులు జి. చంద్రశేఖర్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోపాలకృష్ణయ్య, దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, ఉపాధ్యక్షులు సురేష్, సిఐటియు జిల్లా నాయకులు పాపిరెడ్డి, సత్య నారాయణచారి, లక్ష్మీదేవి, భైరవ ప్రసాద్, వెంకట సుబ్బయ్య, చంద్రారెడ్డి, గోపి,వెంకటపతి, సాల్మన్, విజయకుమార్, చంటి, కేశవ, మహబూబ్ తార, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సునీల్ కుమార్, ఎం. ఆర్ .నాయక్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని, శివకుమార్ పాల్గొన్నారు.

ప్రజా సంఘాల సదస్సులో మాట్లాడుతున్న ప్రభాకర్ రెడ్డి

క్రీడలతో మానసిక ఒత్తిడి తగ్గుతుంది : కలెక్టర్

ఆసక్తికరంగా కలెక్టర్ వర్సెస్ ఎస్‌పి జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్

ప్రజాశక్తి - రాయచోటి

క్రీడలతో మానసిక ఒత్తిడి తగ్గి, శారీరక ధృడత్వం పెరుగుతుందని కలెక్టర్ గిరీష పిఎస్ తెలిపారు. కలెక్టర్ వర్సెస్ ఎస్‌పి జట్ల మధ్య ఆదివారం జిల్లా కేంద్రం రాయచోటి పోలీస్ పెరేడ్ మైదానంలో క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టీమ్‌కు కలెక్టర్, ఎస్‌పి టీమ్‌కు ఎస్‌పి కెప్టెన్లుగా వ్యవహరించారు. టాస్ గెలిచిన కలెక్టర్ బ్యాటింగ్ ఎంచుకున్నారు. ఈ క్రికెట్ మ్యాచ్ ఆసక్తికరంగా కొనసాగింది. మొదటగా కలెక్టర్ టీమ్ బ్యాటింగ్ చేసింది. ఆ టీం 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసింది. ఇందులో కలెక్టర్ బ్యాటింగ్ చేసి 10 పరుగులు చేసి క్రీడాకారులను ఆకట్టుకున్నారు. అలాగే 12 బంతుల్లో కలెక్టర్ గన్‌మెన్ శ్రీనివాసులు 34 పరుగులు చేయడం గమనార్హం. ఆ తర్వాత 174 పరుగుల లక్ష్యం తో బ్యాటింగ్‌కు దిగిన ఎస్‌పి టీమ్ 4 వికెట్లు కోల్పోయి 160 పరుగులు చేసింది. 13 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. ఇందులో ఎస్‌పి హర్షవర్ధన్ రాజు 23 పరుగులు చేశారు. అత్యధికంగా ఎస్‌పి గన్‌మెన్ నాగ శివ 55 పరుగులు చేశారు. క్రికెట్ ఆట కలెక్టర్ ఆధ్వర్యంలో అత్యంత రసవత్తరంగా మారింది. 13 రన్నుల తేడాతో కలెక్టర్ టీం గెలుపొందింది. కలెక్టర్ టీం ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా జిల్లా అధికారుల మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించారని చెప్పారు. ఆటవిడుపుగా క్రీడలు నిర్వహిస్తే ఉద్యోగులకు కొంత మానసిక ప్రశాంతత లభిస్తుందని చెప్పారు. నిత్యం ప్రజాసేవలో ఉండే అధికారులకు, పోలీసులకు క్రికెట్ పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొనాన్రు. క్రికెట్ పోటీలు నిర్వహించడానికి ఎస్‌పి ముందుకు రావడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. అప్పుడప్పుడూ క్రికెట్ ఆడటం వల్ల శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి, కలెక్టరేట్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సరదాగా మాట్లాడుకుంటున్న కలెక్టర్, ఎస్‌పి

బ్యాటింగ్ చేస్తున్న కలెక్టర్ గిరీష

అగ్ని ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యం

జిల్లా అధికారి టి.అనిల్ కుమార్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో అగ్ని ప్రమాదాలను అరికట్టడమే తమ లక్ష్యం జిల్లా అగ్నిమాపక అధికారి అనిల్‌కుమార్ పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటైన అన్నమయ్య జిల్లాలో అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన ప్రజాశక్తితో ముఖాముఖి ద్వారా ఆయన వివరించారు.

ముఖా ముఖి..

జిల్లాలో ఫైర్ స్టేషన్లు ఎన్ని ఉన్నాయి? ఎక్కడున్నాయి?

జిల్లా వ్యాప్తంగా ఫైర్ స్టేషన్లు 8 ఉన్నాయి. రాయచోటి, లక్కిరెడ్డిపల్లి, రాజంపేట, రైల్వేకోడూర్, పీలేరు, వాల్మీకిపురం, మదనపల్లి, ములకలచెరువు ప్రాంతాలలో ఫైర్ స్టేషన్లున్నాయి. 8 వాహనాలు, జీపు, బుల్లెట్ ఉన్నాయి.

జిల్లాలో బాణసంచా ఫ్యాక్టరీలు ఎన్ని ఉన్నాయి?

జిల్లాలో లైసెన్స్ ఫ్యాక్టరీలు 9 ఉన్నాయి. రాయచోటిలో 6, రైల్వేకోడూరు 2, పుల్లంపేటలో ఒక ఫ్యాక్టరీ ఉంది.

ఫైర్ మెన్‌లకు ఎలాంటి శిక్షణలిస్తున్నారు?

అగ్నిమాపక కార్యాలయంలో విధుల్లో చేరే సమయంలో నాలుగు నెలలు శిక్షణ ఇస్తారు. స్విమ్మింగ్ శిక్షణ తర్వాత గోవా, బెంగళూరు, ఒరిస్సాలలో ప్రత్యేక శిక్షణకు పంపిస్తాం, నాగపూర్‌లో టైర్ ట్రైనింగ్ ఇస్తారు.

ఇరుకైన ప్రాంతాల్లో వాహనాలు వెళ్లలేని పరిస్థితిలో ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

ఇరుకైన ప్రదేశాలలో ప్రమాదాల జరిగినప్పుడు మెయిన్ రోడ్డుపైన అగ్నిమాపక వాహనం ఆపి ఒస్‌రీల్ ద్వారా ప్రమాదాలను అరికడతాం. బెస్ట్ బుల్లెట్ వాహనం కూడా వాడతాం. అవసరమైతే ఇంకా ఇరుకైన చోట మిస్ బులెట్ ఉపయోగించి ప్రమాదాలను అరకడతాం.

ప్రమాదలపై ప్రజలకు మీరిచ్చే సూచనలు, సలహాలు?

ప్రతి ఏడాది దీపావళి పండుగ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తాం. ఏప్రిల్ 14 నుండి 21 వరకు ఫైర్ ఉత్సవాలు నిర్వహిస్తాం. ఒక రోజు ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలలు, పెట్రోల్ బంక్, గ్యాస్ గోడౌన్, ప్రభుత్వ కార్యాలయాలను ప్రజలు నివాసాల ప్రాంతాలలో అగ్నిప్రమాదాల నివారణ కోసం శిబిరాలు నిర్వహిస్తాం. ఒకవేళ అనుకోకుండా ప్రమాదాలు జరిగితే వాటిని ఎలా అరికట్టాలో స్థానికులకు వివరిస్తాం. ప్రమాదాలు సంభవించగానే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇస్తే వెంటనే స్పందించి ప్రమాదాల నివారణకు చర్య తీసుకుంటాం. ప్రజలు అగ్ని ప్రమాదాలు జరగకుండా బాధ్యతగా ప్రవర్తించాలి. జిల్లాలో సిబ్బంది,యంత్రాల కొరతలు లేవు.

రాబోయే వేసవిలో అగ్ని ప్రమాదాలు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. చిన్న పిల్లలకు అగ్గిపెట్టలు, లైటర్లు, టపాసులు ఇతర మండలే పదార్థాలను అందుబాటులో ఉంచరాదు. కాల్చిన సిగరెట్, బీడీలు, అగ్గిపుల్లలు ఆర్పకుండా జాగ్రత్తగా పారవేయాలి. వంట గదిలో గాలి వెలుతురు ఉండేలా చూసుకోవాలి. ఎల్‌పిజి గ్యాస్ వాడకం పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ ఆఫ్ చేయాలి. గ్యాస్ లీక్ అవుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే రెగ్యులేటర్ ఆఫ్ చేయాలి. వంట గదిలో కిరోసిన్, పెట్రోల్, అదనపు గ్యాస్ సిలిండర్‌ను ఉంచకూడదు.

మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

పట్టణంలోని బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంపీ మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10న మెగాజాబేళాను నిర్వహించనున్నామని, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని విజయవంతం చేయాలని ఎంఎల్‌ఎ నవాజ్‌బాషా, ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అజయ్‌రెడ్డి కోరారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మెగా జాబ్‌మేళాకు సంబంధించి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు నియోజకవర్గంలో చదువుకున్న ప్రతి ఒక్కరికీ అర్హత ఆధారంగా ఉద్యోగాలు కల్పించేందుకు మెగాజాబేళా నిర్వహించనున్నామని చెప్పారు. నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు తీసుకువచ్చి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే సదుద్దేశంతో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు మెగాజాబ్ మేళాను బాధ్యతగా భావించాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి నిరుద్యోగుల వివరాలను సేకరించి జాబ్‌మేళాపై అవగాహన కల్పించాని చెప్పారు. చైర్మన్ మాట్లాడుతూ ఎంపీ పెద్దిరెడ్డిమిథున్‌రెడ్డి, ఎంఎల్‌ఎ నవాజ్‌బాషా నిర్వహించబోయే మెగాజాబేళాపై సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల సాయంతో ఇంటింటికీ వెళ్లి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ప్రతి నెలా ఒకటిన మెగాజాబేళా, మినీ జాబ్‌మేళా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం మెగాజాబేళాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీం అస్లాం, మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ, జడ్పీటీసీ ఉదయ్ కుమార్, మునిసిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచెలపతి, కమిషనర్ ప్రమీల పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ, కార్పొరేషన్ చైర్మన్

మడమ తిప్పడం అన్యాయం : యుటిఎఫ్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకువస్తానని మాట చెప్పి నేడు మడమ తిప్పడం అన్యాయమని, సిపిఎస్ రద్దుచేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని అన్నమయ్య జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.హరి ప్రసాద్, ఎస్ జాబీర్ తెలిపారు. సిపియస్ రద్దు చేయాలంటూ ఆదివారం జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వం వచ్చిన వారం రోజులలో సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి ఇంత కాలమైనా ఎలాంటి చర్య తీసుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో మరో పెద్ద ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సి.హెచ్ చంద్ర శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోసం జరిగే పోరాటాలకు సిఐటియు అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎస్ జిల్లా కన్వీనర్ రమణమూర్తి, జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చెంగల్ రాజు, రాజంపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణయ్య, నాగేంద్ర, పెనగలూరు మండల ప్రధాన కార్యదర్శి నరసింహా రావు, కోశాధికారి వినోద్ కుమార్, పుల్లంపేట మండల అధ్యక్షులు సాంబ శివ రావు, నందలూరు మండల ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు, కోశాధికారి సుధాకర్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి నరసింహా, చిట్వేలు, ఓబులవారిపల్లి మండలాలకు చెందిన యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న హరిప్రసాద్

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి- రాయచోటి

ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వై. శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు బకాయిలున్న డిఎ, అర్జిత సెలవులు ఇవ్వలేదని వాపోయారు. రిటైర్డ్ ఉద్యోగి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పి. రాజా మాట్లాడుతూ విరమణ పొంది ఏడాదైనా ఇప్పటికీ రావాల్సిన బెనిఫిట్స్ చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో కోశాధికారి ఎం. సుధాకర్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఎం.రెడ్డి నాయక్ , తాలూకా అధ్యక్షులు ఓ సాయి కుమార్ , కార్యదర్శి సుజిత్ డాల్, 19ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు , ఉద్యోగులు హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులురెడ్డి

నేటి స్పందన రద్దు

ప్రజాశక్తి - రాయచోటి

రాయచోటి కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల స్వీకరణ 'స్పందన"కార్యక్రమాన్ని తాత్కాలి కంగా రద్దు చేసినట్లు కలెక్టర్ గిరీష పి.ఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రిచే వర్చువల్‌గా జగనన్న చేదోడు పథకం కింద అర్హులకు లబ్ధి పంపిణీ కార్యక్రమం ఉందని, వైఎస్ఆర్ జిల్లాలో జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా అధికారులందరూ ఆయా కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉన్నందున స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేశామని ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి అనవసర వ్యయ ప్రయాసల కోర్చి 30న సోమవారం జిల్లా ప్రధాన కేంద్రం రాయచోటికి స్పందనలో ఫిర్యాదులు అందజేయడానికి రావద్దని పేర్కొన్నారు.

జనహితాన్ని కాంక్షించే రచనలతోనే సమాజ ప్రగతి

ప్రజాశక్తి - కడప అర్బన్

జన హితాన్ని కాంక్షిస్తూ అభ్యుదయ ఆలోచనల వైపు సమాజాన్ని తీసుకువెళుతున్న అభ్యుదయ రచయితల సంఘం పాత్ర ప్రశంసనీయమని మానస సంస్థల అధినేత లయన్ కె.చిన్నపరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జిల్లా శాఖ మహాసభలు ఆదివారం సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో అరసం జిల్లా అధ్యక్షులు ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. లయన్ కె. చిన్నపరెడ్డి మాట్లాడుతూ అభ్యుదయ కవులకు నిలయం కడప అని కత్తితో సాధించలేనిది కలంతో సాధించవచ్చు అని తెలిపారు. పెరిగిపోతున్న సాంకేతికత ప్రభావంతో మానవ సంబంధాలు మృగ్యమైపోతున్న రోజుల్లో పిల్లలకి పుస్తకాలు చదవడం అలవాటు తప్పిందన్నారు. ఆలోచనలను అక్షర గతం చేయడం పిల్లలకు అలవాటు చేయవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. డాక్టర్ నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ సాహిత్యం సమాజంలో మార్పును తెస్తుం దన్నారు. పిల్లలను సాహిత్యం వైపు మళ్లించే దిశగా పద్య పఠనం, కవిత్వ రచన, కథ చెప్పడంలో పోటీలు నిర్వహించమన్నారు. విశిష్ట అతిథి రచయిత్రి డాక్టర్ వి. సంజీవమ్మ, ఆకాశ వాణి మాజీ స్టేషన్ డైరెక్టర్ డాక్టర్ డాక్టర్ తక్కోల మాచిరెడ్డి, విద్యా సాధన విద్యాసంస్థల అధిపతి అక్బర్ ఖాన్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం కథ, కవిత్వం, పద్య పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న మానస చిన్నపరెడ్డి

మానవతా స్వచ్ఛందసంస్థకు విరాళాన్ని అందిస్తున్న చందు

దాతల సాయం మరువలేనిది

ప్రజాశక్తి- కలకడ

దాతల సాయం ఎప్పటికీ మరువలేనిదని మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య కొనియాడారు. ఆదివారం మండల కేంద్రమైన కలకడలో మానవతాసేవాసంస్థ కార్యాలయంలో నెలవారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సేవ చేయాలనే ఉద్దేశంతో నెలకొల్ప బడిన మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ అంచెలంచెలుగా ఎదుగుతూ సహాయానికి చిహ్నంగా నిలిచిందన్నారు. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ పోతువారిపల్లికి చెందిన చందు సంస్థకు రూ.1లక్ష విరాళాన్ని అందించారని తెలిపారు. విరాళం ఇచ్చిన దాత చందు తాత నారాయణనాయుడు జ్ఞాపకార్థం విరాళంగా ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ డబ్బులతో భవననిర్మాణం మరమ్మతులు ప్రహరీగోడ, మౌలికవసతుల రూపకల్పన చేయిస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, కార్యదర్శి సయ్యద్ సోహెల్, కోశాధికారి లక్ష్మన్న, సభ్యులు పి.వి.నాయుడు, బాబురెడ్డి, రమణ, జీవి, వెంకటేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **గాలివీడు :** గాలివీడు మానవతాసంస్థకు సుబ్బారెడ్డి కుమార్తె రజని శాంతిరథం సమకూర్చారని సంస్థ చైర్మన్ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వేదుశెగర బిల్లు ఆవరణంలో ఏర్పాటుచేసిన మానవతా సంస్థ సమావేశంలో కన్వీనర్ కానాల శివారెడ్డి మాట్లాడుతూ మానవత సంస్థ ఆధ్వర్యంలో మూడు బాడీ ఫ్రీజర్ మండలంలో పనిచేస్తున్నాయని అన్నారు. శాంతి రథం లేకపోవడంతో దాత రజని సహకరించి శాంతి రథం సకూర్చారని, ఆమెను అభినందించారు. కార్యక్రమంలో మానవతా సభ్యులు చంద్రారెడ్డి, బ్రిజర్ చంగల్రాజు, డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, ఐపి హెల్త్ శంకర్, మాజీ అధ్యక్షులు నరసింహులు, దామోదర ఇసి ఎమ్మెలీ భాస్కర్, ఎసి రెడ్డి, షమీర్‌బాష, మహబూబ్‌బాష, ప్రభాకర్ సుధాకర్, గోవనపల్లి, అంజి పాల్గొన్నారు.

కంది పంట దగ్ధం

ములకలచెరువు : పిటిఎం మండలంలోని కందుకూరు పంచాయతీలో నిమ్మ కాయల ఒడ్డు వడ్డున్న మూడు ఎకరాల్లో సాగుచేసిన కందిపంట శనివారం రాత్రి అగ్నికి ఆహుతి అయ్యిందని బాధిత రైతు సుధాకర్ తెలిపారు. బాధితుడి వివరాల మేరకు సత్యసాయి జిల్లా ఎర్రబల్లి మండలం సీతారామపల్లి కుమారుడు సుధాకర్ కందుకూరు గ్రామం వద్ద ఉన్న మూడు ఎకరాల పొలంలో కంది పంటను సాగు చేసినట్లు తెలిపారు. శుక్రవారం పంటను కోసి తేమ ఆరాడానికి పొలంలో వదిలి వెళ్ళినట్లు చెప్పారు. శనివారం రాత్రి ఆకస్మాత్తుగా మంటలు చెలరేగి కందిపంట కాలిపోయిందన్నారు. పొలంలో ఉన్న పైపులు కాలిపోవడంతో లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా సపతికోట పంచాయతీ మంత పోగులపల్లికి చెందిన రవి తాను ఇంటివద్ద ఉన్న గడ్డివామి దగ్ధమైనట్లు చెప్పారు. గ్రామస్తుల మంటలను అదుపుచేసినట్లు చెప్పారు.

నేడు వాహనాలకు వేలం

సుండుపల్లి : మండల కేంద్రంలోని సుండుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎక్సైజ్ కేసు లలో పట్టుబడిన వాహనాలను ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు ఆదేశాలమేరకు, రాయచోటి డిఎస్‌పి శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఎవరైనా వేలంలో పాల్గొనాలను కుంటే ఉదయం9గంటలకు వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ,సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్,గిండి, చెన్నై- 600032, www.shriramfinance.in

పుత్తూరు బ్రాంచ్

డిమాండ్ నోటీస్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(గతంలో శ్రీరామ్ సిటి యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా ఉండి శ్రీరామ్ ట్రాన్సపోర్టు ఫైనాన్స్ లిమిటెడ్ తో విలీనమైన తర్వాత **NCLT** బెంచ్-2 చెన్నై తేది.09.11.2022 వారి ఆదేశాలతో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది.30.11.2022 ద్వారా **శ్రీ రామ్ ఫైనాన్స్ లిమిటెడ్**గా పేరు మార్పునకు ఆమోదము లభించినది).ఈ కంపెనీ కంపెనీస్ యాక్ట్,2013 క్రింది రిజిష్టర్ కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి రిజిష్టరు ఆఫీసు శ్రీ టవర్స్, ప్లాట్ నెం 14ఎ, సౌత్ ఫేస్,ఇండస్ట్రియల్ ఎస్టేట్,గిండి,చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేడమైనది.

ఈ క్రింది పేర్కొన్న రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు / గ్యారంటీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(SFL)**వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ,నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది.తదుపరి **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(SFL), పుత్తూరు శాఖ** యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం,2022 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002(సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదవబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంట్రెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల(పేర్కొన్న నియమాలు)ను అనుసరించి ఋణగ్రహీత/గ్యారంటీదారులు/తనఖాదారులకు డిమాండ్ నోటీసును దిగువ తెలిపిన తేదీలో జారీ చేస్తూ వారిని సదరు నోటీసులో తెలుపబడిన బకాయి మొత్తము మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పనమగు ఖర్చులు,ఇతర చార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసిందిగా కోరి ఉన్నారు.

వారు చివరగా తెలపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్ను అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ద్వారా రుణ గ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తేవడమైనది.

ఋణగ్రహీతలు,సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా

1. **హరిణి ఇండస్ట్రీస్ గోవిందపల్లి,** ప్రాతినిధ్యం వహించువారు మేనేజింగ్ పార్టనర్ **శ్రీ టి.చంద్ర మోహన్ రెడ్డి** S/o చిన్న సుబ్బా రెడ్డి, నివాసము డి.నెం.2-73,కాపు పల్లి, మంగంపేట, ఓబులవారిపల్లి,కడప జిల్లా - 516105
2. **శ్రీ టి.చంద్ర మోహన్ రెడ్డి** S/o చిన్న సుబ్బా రెడ్డి, నివాసము డి.నెం.2-73,కాపు పల్లి, మంగంపేట, ఓబులవారిపల్లి,కడప జిల్లా - 516105
3. **శ్రీ టి. క్రిష్ణ వర్ధన్ రెడ్డి** S/o చిన్న సుబ్బా రెడ్డి, నివాసము డి.నెం.2-73,కాపు పల్లి, మంగంపేట, ఓబులవారిపల్లి,కడప జిల్లా - 516105.
4. **శ్రీ కె.ఇండీవర** S/o కె.నారాయణయ్య,డి.నెం.7-432,ఆర్.ఎస్.రోడ్,రైల్వే కోడూరు, కడప జిల్లా-516106.
5. **శ్రీ ఎస్.రామచంద్రా రెడ్డి** S/o రామి రెడ్డి, నివాసము డి.నెం.2/23,కాపు పల్లి, మంగంపేట, ఓబులవారిపల్లి,కడప జిల్లా - 516105

NPA అయిన తేది : **08.06.2019**	డిమాండ్ నోటీసు తేది : **19.11.2022**

లోన్ అమౌంట్ : రూ.45,00,000/-(రూపాయిలు నలభై అయిదు లక్షలు మాత్రమే)

డిమాండ్ నోటీసు అమౌంట్ : రూ.96,45,627/-(రూపాయిలు తొంభై ఆరు లక్షల నలభై అయిదు వేల ఆరు వందల ఇరవై ఏడు మాత్రమే)

ఆస్తి షెడ్యూలు

ఐటెం నెం-1 : వైఎస్ఆర్ కడప జిల్లా, పుల్లంపేట ఉప జిల్లా, కోడూరు మండలం, అనంతరాజపేట గ్రామ పంచాయితీ మరియు గ్రామ లెక్క దాఖల సర్వే నెం.552/1 మరియు సబ్ డివిజన్ తర్వాత సర్వే నెం.552/1-ఎన్3,ఎసిసి రూఫ్డ్ షెడ్ మరియు స్థలం, **హద్దులు :**తూర్పు :ఐటెం నెం.3 లో చూపిన ఆస్తి, పడమర : పాండేటి వెంకటరాజు భూమి, ఉత్తరం : ఐటెం నెం.3 లో చూపిన ఆస్తి, దక్షిణం: వై కోటకు పోవు దారి.

ఈ మధ్య కొలత తూర్పు నుండి పడమర 50 అడుగులు లేక 15.23 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 110 అడుగులు లేక 33.51 మీటర్లు మొత్తం విస్తీర్ణం 611.11 చదరపు గజములు మరియు అందులో నిర్మించి ఉన్న ఎసిసి రూఫ్డ్ షెడ్ విస్తీర్ణం 5500 చదరపు అడుగులు మరియు అందులో గల క్రషింగ్ మెషనరీ,బోర్ మోటర్ మరియు ఎలక్ట్రిసిటీ సర్వీసు నెం.479 మరియు మీటరు మరియు అందులో గల అన్ని నిర్మితాలు.

ఐటెం నెం-2 : వైఎస్ఆర్ కడప జిల్లా, పుల్లంపేట ఉప జిల్లా, కోడూరు మండలం, అనంతరాజపేట గ్రామ పంచాయితీ మరియు గ్రామ లెక్క దాఖల సర్వే నెం.552/1 మరియు సబ్ డివిజన్ తర్వాత సర్వే నెం.552/1-ఎన్3,ఎసిసి రూఫ్డ్ షెడ్ మరియు స్థలం, **హద్దులు :**తూర్పు :ఐటెం నెం.3 లో చూపిన ఆస్తి, పడమర : పాండేటి వెంకటరాజు భూమి, ఉత్తరం : ఐటెం నెం.3 లో చూపిన ఆస్తి, దక్షిణం: ఐటెం నెం.3 లో చూపిన స్థలం.

ఈ మధ్య కొలత తూర్పు నుండి పడమర 63 అడుగులు లేక 19.19 మీటర్లు మరియు ఉత్తర నుండి దక్షిణం 24 అడుగులు లేక 7.31 మీటర్లు మొత్తం 168 చదరపు గజముల స్థలం అందులో నిర్మించి ఉన్న ఎసిసి రూఫ్డ్ షెడ్ విస్తీర్ణం 1512 చదరపు అడుగులు మరియు అందులో గల అన్ని నిర్మితాలు.

ఐటెం నెం-3 : వైఎస్ఆర్ కడప జిల్లా, పుల్లంపేట ఉప జిల్లా, కోడూరు మండలం, అనంతరాజపేట గ్రామ పంచాయితీ మరియు గ్రామ లెక్క దాఖల సర్వే నెం.552/1 మరియు సబ్ డివిజన్ తర్వాత సర్వే నెం.552/1-ఎన్3,ఎసిసి రూఫ్డ్ షెడ్ మరియు స్థలం, **హద్దులు :**తూర్పు :గుట్టకు పోవు దారి, పడమర : ఐటెం నెం.1 లో చూపిన ఆస్తి మరియు పాడేటి వెంకటరాజు భూమి, ఉత్తరం : భాస్కర్ నాయక్ మరియు రేఖా నాయక్ భూమి, దక్షిణం : వై.కోటకు పోవు దారి.

ఈ మధ్య 6485.6 చదరపు గజముల ఖాళీ స్థలం మాత్రమే

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు,సహరుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేమనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజునుండి 60 రోజలలోపు పై పేర్కొన్న రుణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించవలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీ- కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత,తనఖాదారుకు చెందిన సెక్యూర్డు ఆస్తులను స్వాధీన పరుచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని 13(13)ను అనుసరించి రుణ గ్రహీతకు చెందిన సెక్యూర్డు ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకుండా ఇతరులకు బదలాయించుట,అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

తేది : 30-01-2023 సంతకము/- అధీకృత అధికారి

ప్రదేశము: పుత్తూరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,పుత్తూరు శాఖ

'బలవంతపు భూ సేకరణ ఆపాలి'

ప్రజాశక్తి - చాపాడు

కొలతలు వేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం బలవంతపు భూ సేకరణ ఆపాలని, భూ నిర్వాసిత రైతులకు న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ద్వారకానగర్ గ్రామంలో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవేకు భూములు పోతున్న రైతుల పంట పొలాలను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు తమకు పరిహారం బహిరంగ మార్కెట్లో ఎకరా రెండు కోట్లకు పైగా ఉందని అన్నారని తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారం కనీసం ఎకరాకు రూ.కోటి అయినా ఇస్తేనే భూములు ఇస్తామని ఆగ్రామ రైతులు రైతు సంఘం నాయకులు దృష్టికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలని, బిటి రోడ్లుగా వేయాలని కోరారు. గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో భాగంగా ద్వారకా నగర్‌లో ఇంటర్ ఛేంజ్ రోడ్డు కోసం 93 ఎకరాలు తీసు కుంటున్నారని, అయితే వాస్తవానికి అంత భూమి అవసరం లేదన్నారు. 20 ఎకరాలు అయితే సరిపోతుందని ఆ గ్రామ రైతులు తమ దృష్టికి తెచ్చారని ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. చెట్లు, షెడ్లు, బోర్లకు తగిన పరిహారం అందిం చాలన్నారు. భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించకుండా హైవే పనులు జరగని వ్వబోమని చెప్పారు. రైతులకు న్యాయం చేయ కుండా పనులు చేపడితే అడ్డుకుంటామని హెచ్చరించారు. గ్రామసభలలో రైతుల అంగీకారం మేరకే భూములు తీసు కోవా లని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి, మైదు కూరు సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్, రాయప్ప, రైతులు పాల్గొన్నారు.

ఎన్.సి.సి కేడెట్స్ పరీక్ష నిర్వహిస్తున్న అధికారులు

విజయవంతంగా ఎన్‌సిసి కేడెట్స్ పరీక్షలు

ప్రజాశక్తి-పీలేరు

ఎన్‌సిసి విద్యార్థులకు నిర్వహించిన కేడెట్స్ పరీక్షలు విజయవంతంగా జరిగాయని పీలేరు ప్రభుత్వ పాఠశాల ఎన్‌సిసి ఆఫీసర్ మురళి తెలిపారు. ఆదివారం ప్రభుత్వ పాఠశాలలో ఎన్‌సిసి కేడెట్స్ కు 'ఎ' సర్టిఫికెట్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు ప్రభుత్వ ఉన్నతపాఠశాల, జడ్పి ఉన్నత ప్రధాన పాఠశాల, కోటపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలకు చెందిన 140 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో రాత, డ్రిల్ పరీక్షలు నిర్వహించామన్నారు. త్వరలో వాటి ఫలితాలు ప్రకటిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెడ్డప్పరెడ్డి, జయపాల్ రెడ్డి, తిరుపతి 9వ ఆంధ్ర బెటాలియన్‌కు చెందిన హవాల్దార్ బాలకృష్ణ, విజయ్ బహదూర్ పాల్గొన్నారు.

బహుమతులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మాదిరి పరీక్షకు అనూహ్య స్పందన

ప్రజాశక్తి-పీలేరు

పట్టణంలోని కోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్ఎంఎంఎస్ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన లభించింది. ఆదివారం జరిగిన ఈ పరీక్షకు 102మంది విద్యార్థులు హాజరైయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివశంకరయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 5న జరిగే ఎన్ఎంఎంఎస్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఈ మోడల్ పరీక్ష ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఎన్ఎంఎంఎస్ మోడల్ పరీక్ష నిర్వహించిన స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్రఉపాధ్యక్షులు నాగరాజరెడ్డిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ పరీక్షలో తలపల జడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థి కార్తీక్ 180 మార్కులకు 99 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు, జడ్పిఉర్దూపాఠశాల విద్యార్థిఅబ్దుల్అహ్మద్ 84 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలోను, అయ్యప్పరెడ్డి కాలనీ జడ్పి బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు రక్షిత, లోకితలు 75 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజ రెడ్డి, అసోసియేషన్ నాయకులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శేషాద్రి రెడ్డి, అంజిరెడ్డి, రామచంద్రయ్య, హనుమానాయక్, ఝాన్సీ రాణి, సుదర్శన, మస్తాన్ పాల్గొన్నారు.

విజయానికి సోపానం లోకేష్ పాదయాత్ర

ప్రజాశక్తి-కురబలకోట

టిడిపి జాతీయఅధ్యక్షుడు నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు మండలంలోని టిడిపి నాయకులు మాజీ జిల్లాకమిటీ మెంబర్ జంగారాఘవరెడ్డి, మాజీ ఎంపిపి తిమ్మరాయుడు, తెట్టు మాజీ సర్పంచ్ శివనారాయణ, మాజీ ఎంపిటిసి గడ్డం నరసింహులు పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 400 రోజులు 4000 కిలోమీటర్లతో చేపట్టిన యువగళం పాదయాత్ర పార్టీ విజయానికి నాంది అని అన్నారు.కార్యక్రమంలో కురబలకోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **రామసముద్రం :** మండలంలోని కమ్మవారిపల్లి పంచాయతీ ఎర్రబోయనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మునీశ్వర స్వామి దేవాలయంలో మదనపల్లె నియోజకవర్గ టిడిపి నాయకులు శ్రీరామనేని జయరాంనాయుడు నారాలోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జేవి రమణ,మాజీ సర్పంచ్ వెంకటప్ప ,వెంకటరమణ ,చలపతి నాయుడు,మునెప్ప, విశ్వనాథ్, శ్రీనివాసులు ,వెంకటరమణ , సుధాకర్ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో పట్టణానికి చెందిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి రాటకొండ హర్షవర్ధన్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో మూడో రోజు నారా లోకేష్ వెంట నడవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ పాదయాత్రతో వచ్చే శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభంజనం సృష్టించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఘనంగా బండదేవర గ్రామోత్సవం

పుల్లంపేట : స్థానిక మండల కేంద్రంలోని పుల్లంపేటలో ఆదివారం బండదేవర గ్రామోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి తరువాత అదే నెలలో మంచి రోజుచూసుకుని రజకులు అంతా కలసి బండదేవర గ్రామోత్సవం నిర్వహించడం చాలా కాలం నుంచి వస్తున్న ఒక ఆచారమని తెలిపారు. తప్పెట్లు టపాసులు మధ్య బండదేవర గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు.

చిన్న విషయాలకు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల

చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఎస్ఐ శివప్రసాద్ సూచించారు. మండలంలోని కలమల్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిన్నదండ్లూరు గ్రామంలో ఆదివారం ఎస్ఐ తన సిబ్బందితో కలిసి నాకా బంది నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇల్లు, పొలాలు, కలాలు అణువణువునా తనిఖీలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొడవలకు, ఫ్యాక్షన్‌కు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యువతను నమ్మించి మోసగించిన సిఎం : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యువతను నమ్మించి మోసగించారని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి తన ఎన్నికల మేనిఫెస్టోలో యువతకు సంబంధించి మూడు ప్రధాన హామీలను ఇచ్చారన్నారు. తాము అధికారంలోకి వస్తే ప్రత్యేకహోదా సాధించి ఉద్యోగాల విప్లవం తీసుకొస్తామని జగన్ పేర్కొన్నారని తెలిపారు. ఖాళీగా ఉన్న 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారని అన్నారు. ప్రతి ఏడాది జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. జగన్ మాటలకు యువత నమ్మి వైసిపికి ఓటేశారన్నారు. అధికారంలోకి వచ్చాక జగన్ మాట తప్పి, మడమ తిప్పారని విమర్శించారు. గోరుచుట్టు మీద రోకటి పోటులా ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ గరిష్ట పరిమితిని 60 నుండి 62కు పెంచారన్నారు. నిరుద్యోగ భృతి తీసేశారన్నారు. బడ్జెట్ కేటాయింపులు కూడా తగ్గించారన్నారు. స్వయం ఉపాధి పథకాలు రద్దు చేశారని ఆరోపించారు. ప్రత్యేకహోదా సాధించి ఉద్యోగాల విప్లవం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల గరిష్ఠ పరిమితి 62 నుండి 60 సంవత్సరాలకు తగ్గించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రతి ఏడాది జనవరి 1న జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని కోరారు. బడ్జెట్‌లో యువజన సంక్షేమానికి 3 శాతానికి పెంచాలన్నారు. నెలకు రూ.2000 వేలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వయం ఉపాధి పథకాలను ఎక్కువ సంఖ్యలో చేపట్టాలని కోరారు.

ఐడిపిఎస్ చైర్మన్ రోలింగ్ ట్రోఫీ విజేతగా డాక్టర్స్ టీం

ప్రజాశక్తి - చాపాడు

స్థానిక ఐడిపి ఎస్ ప్రాంగణంలో ఆది వారం నిర్వహించిన ఐడిపిఎస్ చైర్మన్ ట్రోఫీ విజేతగా డాక్టర్స్ టీం 38 రన్స్ తేడాతో సిబిఐటిపై విజయం సాధించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన డాక్టర్స్ టీం నిర్ణీత 10 ఓవర్లలో 120 రన్స్ చేసింది. డాక్టర్ నిరంజన్‌రెడ్డి రెండు ఫోర్స్ 3 సిక్స్‌లతో 39 పరుగులు, డాక్టర్ ప్రదీప్ ఎనిమిది ఫోర్‌లతో 30 పరుగులు చేసి విజయంలో కీలకపాత్ర పోషించారు. 121 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన సిబిఐటి టీం నిర్ణీత 10వ ఓవర్లలో కేవలం 82 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో డాక్టర్స్ టీం చైర్మన్ రోలింగ్ ట్రోఫీని మొదటిసారి కైవసం చేసుకుంది. ఈ టోర్నమెంట్‌లో ఉదయం జరిగిన మ్యాచ్‌లో ఐడిపిఎస్ టీచర్స్ టీంపై డాక్టర్స్ టీం గెలిచి ఫైనల్‌కు చేరగా.. ఐడిపియస్ పేరెంట్స్ టీంతో తలపడిన సిబిఐటి టీం ఫైనల్‌కు చేరుకుంది. విజేతలకు సిబిఐటి సిఇఒ డాక్టర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐడిపిఎస్ చైర్మన్ డాక్టర్ వి.జయచంద్రారెడ్డి, డైరెక్టర్ వి.లోహిత్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ రాధా ఎంకె నాయర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

స్థానిక శిల్పారామంలో ఆదివారం ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శిల్పారావంలో అటవిడుపు కార్యక్రమంలో భాగంగా నిర్వహిం చిన సాంస్కృతిక ప్రద ర్శనలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. ప్రసాద్ కోలా సౌజన్యంతో యస్. కె.డ్యాన్స్ స్టూడియో, పులి వెందుల చిన్నారులచే శార్వన్, నంద, చిట్టి డ్యాన్స్ మాస్టర్ల వారి శిష్య బృందంచే జనపదం, వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమంలో పరిపాలనా అధికారి సుధాకర్ పాల్గొన్నారు.

రంగులతో రూపుదిద్దుకుంటున్న వంతెన

వంతెనకు తుదిమెరుగులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు-ముద్దనూరు ప్రధాన రహదారిలో పెన్నా నదిపై నిర్మించిన వంతెన ప్రారంభానికి తుదిమెరుగులు దిద్దు కుంటోంది. ఆ మేరకు రంగులు వేస్తున్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో వంతెన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి రానుంది. 2021 నవం బర్‌లో భారీగా పెన్నానదికి వరద రావడంతో ఒక పిల్లరు కుంగిపోయింది. ఈ పరిస్థితుల్లో వర్షాకాలంలో ప్రజల రాకపోకలు స్థంభించాయి. కుంగిపోయిన పిల్లరు స్థానంలో రెండు పిల్లర్లు వేసి వంతెన నిర్మాణ పనులు పూర్తి చేశారు. దాదాపు రూ.4కోట్ల 50 లక్షలతో ఈ నిర్మాణం పూర్తి చేసినట్లు జాతీయ రహదారి ఎఇఇ సురేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. పిల్లర్లపై పాత వంతెనతో కలిపేందుకు కాంక్రీట్ వేశామని ఫిబ్రవరి 4,5 తేదీకి పూర్తిగా క్యూర్ అవుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఉన్నతాధికారులు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. వంతెనను అందుబాటులోకి తెచ్చినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాజారావుకు మొల్ల సాహితీ సేవా పురస్కారం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

హైదరాబాద్‌కు చెందిన పద్యకవి, ఛందస్సు సవ్యసాచి విద్వాన్ చక్రాల లక్ష్మీకాంత రాజారావుకు ఆదివారం మొల్ల సాహితీ సేవ పురస్కారం ప్రదానం చేశారు. శతావధాని నరాల రామారెడ్డి సాహితీ సేవా కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ మహా కవయిత్రి మొల్ల సాహితీపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా తెలుగుభాషకు, పద్య కవి త్వానికి ఎనలేని సేవలందించినందుకుగాను ఈ పురస్కారం ప్రదానం చేశామన్నారు. రామారెడ్డి మాట్లాడుతూ చక్రాల సుకవి అని తెలుగు సాహిత్యంలో లబ్ధప్రతిష్టులన్నారు. పుట్టపర్తి సాహితీ పీఠం కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ లక్ష్మీకాంత రాజారావుకు ఉభయ రాష్ట్రాల్లో ఎంతో మంది సాహితీ బంధువులున్నారన్నారు. ఈ పురస్కారం కింద నగదు పారితోషికం, శాలువా, మొల్ల జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. లక్ష్మీకాంత రాజారావుకు పురస్కారం అందించడం పలువురు రచయితలు హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయులతో పూర్వపు విద్యార్థులు

విద్యార్థుల అపూర్వ కలయిక

ప్రజాశక్తి-నందలూరు

పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యా సంవత్సరంలో పదవతరగతి విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమం ఆదివారం జరిగింది. సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు కృష్ణయ్య, చెంచునాగయ్య, రామ సుబ్బన్న, వెంకటసుబ్బయ్య, జయరామ్‌రాజు, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, హనుమంతరావు, ముంతా నర్సయ్య, సుబ్బరాయుడు లను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పాఠశాల అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు నడివీధి సుధాకర్, షఫీ, నరేంద్ర, హెచ్‌డి. ప్రసాద్, నాగయ్యలను అభినందించారు.

వైఎస్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న వెంకటశివారెడ్డి, నాయకులు

ఇడుపులపాయకు పాదయాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని గోరాన్ చెరువుపంచాయతీ కరిమిరెడ్డిగారిపల్లికి చెందిన వైసిపి యువనాయకుడు కసిరెడ్డి వెంకటశివారెడ్డి ఆదివారం వెలిగల్లు జలాశయం నుంచి ఇడుపులపాయ వైఎస్ఆర్‌ఘాట్ వరకు పాదయాత్ర చేపట్టారు. వెలిగల్లు ప్రాజెక్టులో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పాదయాత్రను వైస్ ఎంపిపి మిట్టపల్లి యధుబూషణ్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటశివారెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి చేసిన పాదయాత్రను స్ఫూర్తిగా తీసుకొని పాదయాత్రను చేపట్టానని తెలిపారు. ఈ ప్రాంతంలో వెలిగల్లు జలాశయం ఏర్పాటు చేసి జాతికి అంకితం చేసిన ఆయ నకే దక్కుతుందన్నారు. ముస్లిం మైనార్టీ నాయకుడు ఎస్.కె.ఖాదర్ మోదిన్, నూలివీడు సర్పంచ్ ఉమాపతిరెడ్డి, ఎంపిటిసిలు చంద్ర ప్రకాశ్ రెడ్డి, గాలి శ్రీని వాసులు, బొరెడ్డిగారిపల్లి వైస్‌సర్పంచ్ మన్సూర్‌బాషా, గోరాన్‌చెరువు సర్పంచ్ వెంకటాద్రి, వెలిగల్లు యువనాయకుడు వెంకట్రామిరెడ్డి, శంకర్‌నాయుడు, మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచులు, 500 మంది వైఎస్ఆర్ అభిమానులు పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులు పోటీతత్వం పెంపొందించుకోవాలి

నందలూరు : నేటి పోటీ ప్రపంచంలో ఏ రంగంలోనైనా రాణించాలంటే పోటీ తత్వం పెంపొందించుకున్నప్పుడు సాధ్యమవుతోందని, విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉపాధ్యాయులు జితేంద్ర, రౌఫ్‌బాషాలు తెలిపారు. స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ స్కౌట్‌గ్రూప్ 24వ వార్షికోత్సవం సందర్భంగా రైల్వే కళ్యాణమండపంలో ఆదివారం రాజంపేట పార్లమెంటు స్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ క్విజ్ పోటీలలో పాల్గొనడం వలన ఉద్యోగ సంబంధిత పోటీ పరీక్షలలో రాణించవచ్చునన్నారు కార్యక్రమంలో స్వర్ణాంధ్ర సంస్థ అధ్యక్షులు వేపగుంట సామ్రాజ్, ఉపాధ్యాయులు రాధిక, శౌరి పాల్గొన్నారు.

పల్లకిలో ఊరేగిన శ్రీవారు

తంబళ్లపల్లి : మండలంలోని కోసవారిపల్లెలోని ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయంలో తొమ్మిది రోజులుగా టిటిడి ఆధ్వర్యంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం అర్చకులు కృష్ణ ప్రసాద్ బట్టర్, రాఘవేంద్ర స్వామి, రమేష్ బాబులు పల్లకిలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసున్ని ప్రత్యేక అలంకరణ చేస్తూ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలతో స్వామివారిని పురవీధుల్లో ఊరేగింపు చేశారు. రాత్రి స్వామివారికి అశ్వవాహనంలో అలంకరించి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపిటిసి సభ్యురాలు శ్యామలమ్మ, కోటిరెడ్డి, రఘునాథ్, శంకర్ రెడ్డి, హరీష్, పాల్గొన్నారు.

ములకలచెరువు ఎస్ఇబి ఎస్ఐగా బాబు

ములకలచెరువు : మొలకలచెరువు ఎస్ఇబి ఎస్ఐగా బాబు బాధ్యతలు చేపట్టారు. ఎస్ఇబి సిఐ కథనం మేరకు మదనపల్లి మండలంలో ఎస్ఇబి కార్యాలయం పరిధిలో ఎస్ఐగా పనిచేస్తున్న బాబు ములకలచెరువు స్టేషన్‌కు బదిలీ కాగా మొలకలచెరువు స్టేషన్లో పనిచేస్తున్న నారాయణస్వామి మదనపల్లికి బదిలీ అయినట్లు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు.

క్రైం కార్నర్

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-వాల్మీకిపురం

మృతి చెందిన రమేష్

కుటుంబ కలహాలతో ఓవ్యక్తి ఇంటి పైకప్పుకు ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన ఆదివారం పట్టణంలోని తిరుపతి రోడ్డులో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు మండలంలోని చింతపర్తి పంచా యతీ తూర్పుపల్లికి చెందిన రెడ్డప్ప కుమారుడు రమేష్ (42) వాల్మీకిపురం పట్టణం, తిరుపతి రోడ్డులోని పెట్రోల్‌బంక్ సమీపంలో నివాసం ఉంటున్నాడని తెలిపారు. జీవనాధారం రీత్యా సిలెండర్లు వేసుకుంటూ జీవిస్తున్నాడని అన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో రమేష్ ఇంటి పైకప్పుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి నట్లు ఎలిపారు. ఉదయం ఎంతసేపటికి తలుపులు తెరవకపోవడంతో కుటుంబ సభ్యులు తలుపులను పగలగొట్టి చూడగా రమేష్ శవమై కనిపించాడని అన్నారు. మృత దేహాన్ని శవపరీక్ష నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చినట్లు చెప్పారు. ఎస్ఐ బిందు మాధవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.